# శనగలను మద్దతు ధరకు కొనుగోలు చేయాలి



16లో.. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
ఆదివారం 2, మార్చి 2025 | 16 పేజీలు

## ముస్లీం సోదరుల పవిత్ర మాసం

# ఆరంభం



2లో..

**జగిత్యాల భ్యూరో, మార్చి1 ప్రభాతవార్త:** మానవతకు పరిపూర్ణ అర్థాన్ని బోధిస్తూ, మనిషి ప్రేమమూర్తిగా మనుగడ సాగించాలన్న జీవిత సత్యాన్ని చాటిచెప్పే రంజాన్ పర్వదినం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనది. ఇస్లాం కాలమాన ప్రకారం రంజాన్ నెలవంక దర్శించిన తర్వాత రోజు నుంచి ఈ పవిత్ర మాసం ప్రారంభమౌతుంది. ఈ మాసంలో ముస్లిం సోదరులు కఠోర ఉపవాస దీక్షలను పాటిస్తారు. ఎక్కువ సమయం దైవారాధనలో ఉంటారు.ఎంతో పవిత్రత కల్గిన రంజాన్ మాసం ఆదివారం నుంచి ప్రారంభం కానున్నది. మానవాళికి ముక్తి మార్గాన్ని చూపించేందుకు దైవం పంపిన పరమ పవిత్రమైన "ఖురాన్" గ్రంథం అవతరించిన మాసమిది.అందుకే ఈ మాసానికి అత్యంత ప్రాధాన్యం ఉంది. ఆత్మ ప్రక్షాళన త్రికరణ శుద్ధితో ఉపవాసం ఉండడమే ఏకైక మార్గమని బోధించిన దేవుని ఆదేశానుసారం శనివారం సాయంత్రం నెల పొడుపును చూసిన తరువాత ఆదివారం సూర్యోదయ సమయంలో జరుపుకునే "సవారీ" తో ఉపవాసాలు ప్రారంభమవుతాయి.

## నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు



ఈ ఉపవాస వ్రతాన్నే "రోజా" అంటారు. నియమానుగుణంగా సాగే నమాజులు పవిత్ర రంజాన్ మాసంలో దైవసాన్నిద్యానికి సోపానాలు. ఈ ఉపవాసాల వలన మానవళి చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తం లభిస్తుంది. ఆకలి కోసం అలమటించే అన్నార్తుల బాధలను స్వయంగా అనుభవించడమే ఈ ఉపవాసాల ఉద్దేశం.దీని వల్ల ఉపవాసం ఉన్న వారిలో సాటివారి పట్ల సానుభూతితో పాటు దైవచింతన కూడా కలుగుతుందని భావన. ఈ నెల రోజుల పాటు రాత్రి వేళ "తరావీహ్" నమాజును నిర్వహిస్తారు. ప్రతి వంద రూపాలయలకు రెండున్నర రూపాయల చొప్పున పేదలకు "జకాత్" పేరుతో దానం చేస్తారు. "పిత్రా" రూపంలో పేదలకు గోధుమ పిండిని దానం చేస్తారు. జకాత్,పిత్రాల పేరుతో అన్నార్తులకు వితరణ చేయడం పుణ్యానిస్తుంది. మమమ్మద్ ప్రవక్త బోధించిన నియమాలను అనుసరించి ప్రతి రోజు సూర్యోదయంలో జరిపి "సవారీ" నుండి సూర్యాస్తమం వరకు జరిపి "ఇఫ్తార్ వరకు మంచి నీళ్ళను సైతం తీసుకోకుండా కఠోర ఉపవాస దీక్ష చేపడతారు. అతిధులు,అభ్యాతుల సాంగత్యంలో సవారీలు ఇఫ్తార్లు జరుపుకుంటారు. ఉపవాస వ్రతాలను ఆదరించడం వల్ల మనుషుల్లో వారి వారి దైనందిన జీవితాల్లో తప్పకుండా మార్పులు సంభవిస్తాయి.



16లో.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలి

## సౌదీలో పోసాని పేట వాసి

# దారుణ హత్య



2లో..

**కథలాపూర్ (మార్చి 1 ప్రభాతవార్త):** అద్దె రూములో జరిగిన ఇద్దరి స్నేహితుల మధ్య గొడవ శుక్రవారం ఒక వ్యక్తి ప్రాణాన్ని బలిగొంది. గల్ఫ్ కార్మికుల సమాచారం మేరకు జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామానికి చెందిన గుంట హనుమంతు అనే వ్యక్తి బతుకుదెరువు కోసం సౌదీలోని జుబెల్ లో పని చేసుకుంటూ కుటుంబానికి ఆసరాగా ఉంటున్నాడు.



# ముస్లీం సోదరుల పవిత్ర మాసం ఆరంభం

మొదటి పేజి తరువాయి..

గతం కంటే వారు ఎంతో పవిత్రంగా, శాంతికాముకులుగా పరివర్తన చెందుతారు. స్త్రీ పురుషులందరు ఉపవాస వ్రతాన్ని తప్పనిసరిగా పాటించాలని ఆదేశించిన భగవంతుడు చిన్న పిల్లలకు ,వృద్ధులకు, కొన్ని ప్రత్యేక పరిస్థితులలో స్త్రీలకు, వ్యాధి గ్రస్తులకు కొన్ని మినహాయింపులు ప్రసాదించాడు. వీరందరికి ఉపవాస వ్రతం నుంచి మినహాయింపు ఉంది. "తరావీహ్" నమాజులు పాపాలను పాండ్రోల్ క్రతువులు "పటేఖదర్" ఇదే నెలలో వచ్చే పుణ్యదినం. రంజాన్ మాసం ప్రారంభం అయ్యాక 27వ రోజు పటేఖదర్‌ను జరుపుతారు. ఆ రోజు రాత్రంతా మెలుకువతో ఉండి ప్రార్ధనలు జరిపితే వెయ్యి నెలల పాటు ప్రార్ధనలు జరిపినట్లు లెక్క మళ్ళీ నెల రోజులకు నెల పొడుపును చూసేంత వరకు ఇవి కొనసాగుతాయి. ఉపవాసాలు ముగిసిన తర్వాత రోజు రంజాన్ పండగ జరుపుకుంటారు. ఆ రోజు ఈద్గాల, మసీదుల వద్ద సామూహిక నమాజులు నిర్వహిస్తారు. ఉపవాసాలు ఉన్న వారికి ప్రత్యేకంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తారు. ఈ విందులో అందరు మతస్థులూ పాల్గొంటారు. కేవలం ఆహారం తీసుకోకపోవడమే ఉపవాస లక్షణం కాదు. ఆహారంతో పాటు వారు చెడు ప్రవర్తనకు ,చెడు చేష్టలకు కూడా దూరంగా ఉంటారు. ఆ లక్ష్యాన్ని ప్రతి సోదరుడూ గుర్తెరిగి దీక్ష వహిస్తాడు. కాబట్టి వారిలో దైవ భీతితో కూడిన నిస్వార్ధపరత్వం పెంపొంది ఆత్మ శుద్ధి చేసుకుని భగవంతుని దీవెనలు పొందుతారు.

# సౌదీలో పోసాని పేట వాసి దారుణ హత్య

మొదటి పేజి తరువాయి..

ఆరోజు ఏం జరిగిందో తెలియదు కానీ ఇద్దరు రూమ్మేట్స్ మధ్య తలెత్తిన వివాదం హనుమంతు ప్రాణాన్ని బలిగొంది. హత్య చేసిన నిందితుడు పరారీలో ఉన్నట్లు సమాచారం. ఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. హనుమంతు మృతితో పోసానిపేట గ్రామంలో తీవ్ర విశాదా ఛాయలు అలుముకున్నాయి..

## చిట్టపూర్ నూతన II కేవీ బ్రేకర్ నీ ప్రారంభించిన జగిత్యాల సూపరింటెండెంట్ ఇంజనీర్ సాలియ నాయక్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో బాగంగా రాఘవపేట్ సెక్షన్ పరిధిలోని చిట్టాపూర్ 33/11కేవీ సబ్ స్టేషన్ లో అదనపు నూతన 11కెవి బ్రేకర్ నీ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ సాలియ నాయక్ శనివారం ప్రారంభించారు , ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ క్రితం వరకు చిట్టాపూర్ గ్రామానికి మరియు వ్యవసాయానికి ఒక్కటే బ్రేకర్ ఉండేదనీ దీని వల్ల గ్రామ ప్రజలకు అంతరాయం కలిగే అవకాశం ఉందని గ్రామానికి , వ్యవసాయానికి వేరు వేరు బ్రేకర్ ప్రతిపాదించమన్నారు , ఈ నూతన బ్రేకర్ వల్ల చిట్టపుర్ గ్రామ ప్రజలకు అంతరాయం లేని మరియు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లీ ఏ డీ ఈ మనోహర్ , డీ ఈ గంగారాం , డీ ఈ ఏం ఆర్ టి రవీందర్ ఏ ఈ సంతోష్ మరియు విద్యుత్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామానికి నిరంతర సరఫరా కోసం బ్రేకర్ ఏర్పాటు చేసినందుకు గ్రామ ప్రజలు హర్షం తెలియజేశారు.అదేవిధంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులందరితో సమీక్ష సమావేశం నిర్వహించారు ఇందులో భాగంగా ఇంటర్మీడియట్ పరీక్షల సెంటర్స్ తనిఖీ చేసి, అలాగే రంజాన్ మాసం మొత్తం ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయవలసిందిగా అధికారులందరికీ ఆదేశించారు మరియు ప్రతి ఒక్కరు హెడ్ క్వార్టర్స్ లో తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. వినియోదారులకి ఎలాంటి విద్యుత్ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 1912 కి సంప్రదించవలసిందిగా కోరారు.

## పెండింగ్ స్కాలర్ షిప్‌లు విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ఎదుట నిరసన




గంభీరావుపేట, ప్రభాతవార్త:

పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణం విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 8 వేల కోట్ల రూపాయలు స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ లో ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్యారంగంపై చిన్నచూపు చూస్తుందని, గుడి గోపురాలు, మద్యంపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వానికి విద్యా వ్యవస్థ పై లేదని ఆరోపించారు. అధికారంలోకి రాకముందు ప్రభుత్వము విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పి గద్దెనెక్కాక విద్యార్థుల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా తక్షణం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన మునుముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు అరుణ్, ఈశ్వర్, మనిస్వాత్ , అజయ్, నిఖిల్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం డైరీ , నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో శనివారం తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అనుబంధం అయిన తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం తరఫున టీఎన్జీవోస్ యొక్క డైరీ మరియు నూతన క్యాలెండర్ ను జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ఆవిష్కరించారు. జగిత్యాల జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మరియు అమరేందర్ రెడ్డి కార్యదర్శి మరియు శాఖ ఉద్యోగులకు డైరీ మరియు క్యాలెండర్ ను పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించినప్పుడే మన యొక్క ఉద్యోగ జీవితాలకు సార్థకత ఉంటుందని తెలిపారు. ఉద్యోగులు సమయపాలన పాటించి విధులు సక్రమంగా నిర్వర్తించవలెనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖలోని ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డాక్టర్ ఎండి సంయుద్దీన్ మరియు డిప్యూటీ డిఎంహెచ్ఓ ఎం శ్రీనివాస్ ఎమ్ హెచ్ ఎం ప్రోగ్రాం ఆఫీసర్ జైపాల్ రెడ్డి ,మరియు డాక్టర్ శ్రీనివాస్ , ఎన్ సి డిప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అర్చన , జగిత్యాల జిల్లా టిఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎనుగంటి రాజేశం, కార్యదర్శి కుతుబుద్దీన్ , డిపిఓ రవీందర్ , ఏ ఎం ఓ సత్యనారాయణ ,హెల్త్ ఎడ్యుకేటర్ భూమేశ్వర్ శంకర్ , సూపర్వైజర్లు మురళీధర్ ,శ్రీనివాస్ , మల్లేశం ,మహేందర్ ,బొమ్లాల్ ,వినయ్ ,సాయి కృష్ణ, జగిత్యాల జిల్లా టిఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎనుగంటి రాజేశం, కార్యదర్శి కుతుబుద్దీన్ పాల్గొన్నారు.

## నవ కవులకు పురస్కారం కొత్త ప్రోత్సాహం

డా. గండ్ర లక్ష్మణ్‌రావు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

నవ కవులకు పురస్కారం కొత్త ప్రోత్సాహం అని డా. గండ్ర లక్ష్మణ రావు అన్నారు.శనివారం కరీంనగర్ లో జరిగిన కవి ఇంటికి కళా శ్రీ అనే కార్యక్రమ నిర్వహణలో బాగంగా కళా శ్రీ సాహితీ వేదిక జగిత్యాల అధినేత గుండేటి రాజు, కొత్త అనిల్ కుమార్ లు అందించే పురస్కారాన్ని కవి కందూరి వేంకటేశ్వర్లు కు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.గండ్ర లక్ష్మణ రావు మాట్లాడుతూ "కళాశ్రీ చేస్తున్న కళా



సేవలు నవ తరాలకు ఎంతో ప్రోత్సాహన్ని ఇస్తున్నాయనీ. వారి సేవలు ఇంకా కొనసాగాలన్నారు. కొత్త కవులకు పురస్కారం నూతన శక్తిని బాధ్యతను ఇస్తుంది. "అన్నారు.ఈ కార్యక్రమం లో కళాశ్రీ నిర్వాహకులు చిందం సునీత,అయిత అనిత, లక్కరాజు శ్రీలక్ష్మి,,మూలస్తం లావణ్య, మాడిశెట్టి గోపాల్, కే ఎస్ అనంత చార్య, వంగ గీతారెడ్డి,గాజుల రవీందర్,బొమ్మకంటి కిషన్, డా. కల్వకుంట రామకృష్ణలు పాల్గొన్నారు.

## మున్సిపల్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

### -పారదర్శకంగా విధుల నిర్వహిస్తూ మోడల్ వార్డులుగా తీర్చిదిద్ధాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### - గ్రూప్ 4 నూతన సిబ్బందికి శిక్షణ



గోదావరిఖని, ప్రభాతవార్త:

తెలంగాణ మున్సిపల్ చట్టంపై నూతనంగా ఎంపికైన వార్డు అధికారులు, ఇతర గ్రూప్ 4 ఉద్యోగులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. విధులను పారదర్శకంగా నిర్వహిస్తూ మన పరిధిలోని వార్డులను మోడల్ వార్డులుగా తయారు చేయాలని సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎన్టీపీసీ మిలీనియం ఆడిటోరియంలో నూతనంగా గ్రూప్ 4 ద్వారా ఎంపికై న వార్డ్ అధికారులు జూనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అకౌంట్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వార్డులో పారిశుధ్య పనులను ప్రతి రోజు పర్యవేక్షించాలని, వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు, త్రాగు నీటి సరఫరా, వివిధ రకాల సేవలు ప్రజలకు త్వరితగతిన అందేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణంలో గ్రీనరీ పెరిగేందుకు అవసరమైన చర్యలు పటిష్టంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పబ్లిక్ ప్లేసెస్ లో పారిశుధ్యం పకడ్బందీగా ఉండేలా చూడాలని, రోడ్లపై ఎక్కడ చెత్త ప్లాస్టిక్ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ తెలిపారు. వార్డులలో చేపట్టే అభివృద్ధి పనులలో నాణ్యత తగ్గకుండా పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి జన్మదిన వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి జన్మదినాన్ని వేడుకలను రామగుండంలోని తబితా ఆశ్రమంలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి పంచారు. అనంతరం ఆశ్రమంలోని పిల్లలకు అన్నదానం చేశారు. ఆశ్రమంలకు 10వేల రూపాయల విలువైన నిత్యవసర వస్తువులు, 2 క్వింటాళ్ల బియ్యం అందజేశారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి యువతకు స్ఫూర్తి అన్నారు. ఆయన ప్రజాసేవకు అంకితమై, ఉన్నత పదవుల్లోకి ఎదిగి, సమాజానికి సేవ చేయడంలో ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి చేరుకొని మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, బోడకుంటి సుభాష్, గుండబోయిన భూమయ్య, నాయకులు తోట కుమార స్వామి, ఆలయ ఫౌండేషన్ సభ్యులు బొంకూరి మధు, తీట్ల రమేష్ బాబు, వెంకటేష్, కీర్తి నాగార్జున, లంక నరేష్, దూడపాక సుకుమార్, శనిగరపు శ్రీనివాస్, రాజ్ కుమార్, వెంకటేష్, సాగర్, చిలివేరు కుమార్ తదితరులున్నారు.



### కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని

# సింగరేణి సిఅండ్ఎండికి ఎఐటియుసి వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పెండిరగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి సి అండ్ ఎండి ఎన్.బలరాం నాయక్‌కు హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘం ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్‌ల ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ, అధ్యక్షులు బుర్ర తిరుపతి, సహాయ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్‌లు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ కోల్ ఇండియా లాగా హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించే వరకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని, మైన్స్ యాక్ట్ ప్రకారం ప్రతి కాంట్రాక్టు కార్మికునికి పండుగ సెలవులు, లీవులు, సిక్కులు ఇవ్వాలని, నాగాల పేరిట కార్మికుల వద్ద నుంచి కాంట్రాక్టర్లు వసూలు చేస్తున్న పెనాల్టీ సిస్టం వెంటనే రద్దు చేయాలని, ఓపెన్ కాస్ట్ లలో పనిచేసే డ్రైవర్లను వోల్వో ఆపరేటర్లుగా గుర్తించి హై స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని వారు అన్నారు. సింగరేణి కార్మికులకు చెల్లించే విధంగా అలవెన్సులను కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించాలని, ఓవర్ టైం అలవెన్స్, ఆదివారం డ్యూటీ చేస్తే అదనంగా వేతనం చెల్లించాలని, ఓపెన్ కాస్ట్ లలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, కొందరు కాంట్రాక్టర్లు టెండర్లో ఉన్న కార్మికుల కంటే అదనంగా కార్మికులను తీసుకొని వారి వద్ద నుండి డబ్బులను వసూలు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పనిని బట్టి సేమి స్కిల్డ్, స్కిల్డ్, హైస్కిల్డ్ వేతనాలు చెల్లించాలని, కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర సమస్యలపై ఈ వినతిలో వివరించారు. వీటికి సిఅండ్ఎండి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

# అంతర్గాం ఎస్ఐపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

### రామగుండం సిపికి బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి సంధ్యారాణి ఫిర్యాదు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

అంతర్గాం ఎస్ఐ వెంకటస్వామిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని రామగుండం సిపి ఎం.శ్రీనివాస్‌కు బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి శనివారం ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఈ నెల 27న అంతర్గాం జడ్పిహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో అంతర్గాం ఎస్ఐ వెంకటస్వామి అధికార కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలా వ్యవహరించి బిజెపి నాయకులు, కార్యకర్తలను ఉద్దేశ్యపూర్వకంగా వేధింపులకు గురి చేసి బూత్ ఏజెంట్లని వెళ్లగొట్టారని, అంతేగాకుండా ఎస్ఐ పూర్తి సహకారంతో కాంగ్రెస్ కార్యకర్తలను సెల్‌ఫోన్ అనుమతించడం జరిగిందని, దీనిపై పోలింగ్ ఆఫీసర్ వారించినా కూడా పట్టించుకోలేదని తెలిపారు. అంతేగాకుండా హనుమాన్ జయంతి, శివాజీ జయంతి ఉత్సవాల నిర్వహణ అనుమతి కోసం గతంతో ఎస్ఐ వెంకటస్వామి వద్దకు వెళితే గంజాయి తాగేవాళ్ళు అంటూ బిజెపి నాయకులను తీవ్ర అవమానానికి గురి చేశారని తెలిపారు. బాధ్యతాయుతంగా పోలీస్ విధులు కాకుండా రామగుండం ఎమ్మెల్యే వీరాభిమానినంటూ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా, ఇతర పార్టీలపై విద్వేషాలు పెంచుకొని బిజెపి నాయకులు, కార్యకర్తలని ఉద్దేశపూర్వకంగా వేధింపులకు పాల్పడుతున్న అంతర్గాం ఎస్ఐ



వెంకట స్వామి వ్యవహార శైలిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చట్టపరంగా, శాఖపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బోడకుంటి సుభాష్, మిట్టపల్లి సతీష్, గుండబోయిన భూమయ్య, నాయకులు సిలివేరు అంజి, మాడ అనిల్ రెడ్డి, కందుల పోచం తదితరులున్నారు.

## ఘనంగా సైన్స్ ఎక్స్‌పో, ఫ్యామిలీ బ్లూమ్

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని శ్రీ చెతన్య పాఠశాలలో సైన్స్ ఎక్స్‌పో, ఫ్యామిలీ బ్లూమ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్టీపీసీ హెడ్ ఆఫ్ హెచ్ఆర్ బిజాయ్ కుమార్ సిక్దర్, హెచ్ఆర్ కెవిఎంకె శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో అపారమైన శక్తి సామర్థ్యాలు ఉంటాయని, ఉపాధ్యాయులు వారిలో దాగి ఉన్న మేధస్సును, సృజనాత్మకతను వెలికితీసే విధంగా వారి ప్రతిభను గుర్తించి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని అన్నారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను సందర్శించారు. తదనంతరం పాఠశాలలో నిర్వహించిన ఫ్యామిలీ బ్లూమ్ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాద పూజా చేసి, వారి ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ నమ్రత, డీన్ అనిల్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నరేంద్ర కుమార్, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు

### జిల్లా మైనింగ్ ఏ. డి జైసింగ్

జగిత్యాల ప్రభాత వార్త :



జిల్లాలో కంకరగానీ, గ్రానైట్ గానీ అక్రమ రవాణా చేస్తే సహించేది లేదని అలాంటి వారిపై శాఖ పరంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా మైనింగ్ శాఖ ఏ. డి జైసింగ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సముదాయం లో గల 108 రూమ్ నెంబర్ లో గల మైనింగ్ శాఖ జిల్లా కార్యాలయం లో మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్ శ్రీధర్ ఆదేశాల మేరకు జిల్లాలోని కంకర, స్టోన్ క్రషర్ మరియు గ్రానైట్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనింగ్ ఏ. డి జైసింగ్ మాట్లాడుతూ ప్రతి కంకర, గ్రానైట్ రవాణా కు బిల్లులు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. బిల్లులు లేకుండా అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు శాఖ తరుపున ఉంటాయని హెచ్చరించారు. పారదర్శకత విధానంలో రవాణా జరిగేలా సంబంధిత యజమానులు సహకరించాలని కోరారు. ఈ సమావేశం లో కార్యాలయ సిబ్బంది తో పాటు జిల్లాలోని స్టోన్ క్రషర్, కంకర మరియు గ్రానైట్ యాజమాన్యాలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కుంభమేళాకు వెళ్లి వస్తుండగా చెట్టుకు ఢీకొన్న కారు

### -పలువురికి గాయాలు

### -గాయపడ్డ వారికిమెరుగైన వైద్యం కోసం యూపీ మంత్రితో మాట్లాడిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త:





ప్రయాగ రాజ్ మహాకుంభమేళాకు వెల్లి తిరిగి మంథని కి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో 9 మందికి గాయాలయ్యాయి. మంథనికి చెందిన మిరాల సాగర్, రామగిరి మండలం నాగెపల్లికి చెందిన నేరెళ్ల విజయ్, మరో ఏడుగురు గత సోమవారం మహాకుంభమేళాకు వెళ్లారు. శుక్రవారం ఉదయం తిరిగి వస్తుండగా వారి వాహనం చెట్టును ఢీకొట్టింది. గాయపడినవారిని తొలుత కౌశంబి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్య కోసం ప్రయాగరాజ్ జిల్లా స్వరూప్రాణి మెడికల్ కళాశాలకు తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రుల కుటుంబసభ్యులు అక్కడికి బయలుదేరి వెళ్లారు. మంథని పట్టణాని కి చెందిన మిరాల సాగర్ యాదవ్, రామగిరి మండలానికి చెందిన నేరెళ్ల విజయ్ గౌడ్ సాగర్ యాదవ్ బందువులైన మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా ఎటపల్లికి చెందిన దండిగ అశోక్ కుటుంబ సభ్యులతో ప్రయోగ రాజ్ కుంభమేళకు వెళ్లి పుణ్య స్థానం చేసి తిరిగి వస్తుండగా శుక్రవారం తెల్లవారుజామున వారు ప్రయాణిస్తున్న కారు ప్రమాదవశాత్తు చెట్టుకు ఢీకొనడంతో సాగర్ తో పాటు కారులో ప్రయాణిస్తున్న పలువురికి గాయాలయ్యాయి. వారిని వెంటనే తరలించి స్థానికులు చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సోదరుడు శ్రీనుబాబు గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించేందుకు రిటైర్ మేజర్ సంతోష్ ను ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర మంత్రితో మాట్లాడి గాయపడ్డ వారి దగ్గరికి రిటైర్ మేజర్ సంతోష్ ను పంపించారు. మెరుగైన చికిత్స అందించేందుకు ప్రయత్నిస్తూ ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య సమాచారం తెలుసుకుంటూ కుటుంబ సభ్యులకు మంత్రి తన సోదరుడు మనోధైర్యం కల్పిస్తున్నారు.

## సౌదీలో పోసానిపేట వాసి దారుణ హత్య

కథలాపూర్ (మార్చి 1 ప్రభాతవార్త):



అద్దె రూములో జరిగిన ఇద్దరి స్నేహితుల మధ్య గొడవ శుక్రవారం ఒక వ్యక్తి ప్రాణాన్ని బలిగొంది. గల్ఫ్ కార్మికుల సమాచారం మేరకు జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామానికి చెందిన గుంట హనుమంతు అనే వ్యక్తి బతుకుదెరువు కోసం సౌదీలోని జుబెల్ లో పని చేసుకుంటూ కుటుంబానికి ఆసరాగా ఉంటున్నాడు. ఆరోజు ఏం జరిగిందో తెలియదు కానీ ఇద్దరు రూమ్మేట్స్ మధ్య తలెత్తిన వివాదం హనుమంతు ప్రాణాన్ని బలిగొంది. హత్య చేసిన నిందితుడు పరారీలో ఉన్నట్లు సమాచారం. ఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. హనుమంతు మృతితో పోసానిపేట గ్రామంలో తీవ్ర విశాదా ఛాయలు అలుముకున్నాయి..

# కోరుట్ల వార్త

## విజ్ఞాన యాత్రలో యస్.ఆర్.యస్.పి క్యాంప్ గడి కోరుట్ల విద్యార్థులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలో గల యస్ ఆర్ యస్ పి క్యాంప్ గడి ప్రాథమిక పాఠశాల కోరుట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు శనివారం విహార విజ్ఞాన యాత్ర కు వెళ్ళారు. తెలంగాణ ప్రజల జీవనాధార ఆధారమైన పోచంపాడు నీటి ప్రాజెక్టు, జల విద్యుత్ కేంద్రం ను సందర్శించి వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు జల విద్యుత్ సిబ్బంది వివరించారు. ఆర్మూర్ సిద్ధులగుట్ట క్షేత్రాన్ని దర్శించి అక్కడ మునులు తపస్సు చేసిన దాని గురించి తెలుసుకున్నారు. పాల్గుట్ట రాములు మహారాజ్ క్షేత్రాన్ని, చదువుల తల్లి సరస్వతి అమ్మవారి పుణ్యక్షేత్రం బాసర క్షేత్రాన్ని దర్శించుకున్నారు. అలి సాగర్, జనకంపేట, సారంగాపూర్ టెంపుల్, నిజామాబాద్ ఖిల్లా తదితర క్షేత్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నూనావత్ రాజు, ఉపాధ్యాయులు పూర్ణ చందర్, సురేందర్, ధన లక్ష్మి, సుమలత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన సింగిరెడ్డి నరేష్ రెడ్డి

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండల కేంద్రంలోని కోళ్లపక భీమక్క అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబాన్ని టిపిసిసి గల్ఫ్ కన్వీనర్, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట మాజీ సర్పంచ్ తేలు నరేష్, పల్లి భీమయ్య, ముంజ కిషన్, బక్కురి నరేష్, కోటగిరి పతి గౌడ్, చెక్కపల్లి సంజీవ్, పెద్దిరెడ్డి స్వామి రెడ్డి, బొమ్మెన ప్రశాంత్,చెక్కపెల్లి శంకర్ లున్నారు..

## విద్యార్థులందరూ సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

విద్యార్థులందరూ సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని పలువురు వక్తలు అన్నారు. విజ్ఞాన శాస్త్రవేత్త సివి రామన్ జయంతిని పురస్కరించుకొని కాలనీలోని శ్రీవాణి ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్ టి.రాజ్‌కుమార్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వర్కింగ్ మోడల్స్ రూపంలో తమ ప్రతిభ కనబరిచారు. సైన్స్ ప్రదర్శనలో విద్యార్థులు సాంకేతికత, పర్యావరణ పరిరక్షణ, సౌర శక్తి, వినియోగం, వాక్యూమ్ క్లీనర్, వాల్‌కెన్, చేపల పెంపకం, విటమిన్ ఎబిసి శరీర నిర్మాణ శాస్త్రం, రసాయన పరిణామాలు, మ్యాథమెటిక్స్ వంటి విభిన్న అంశాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంగ్ గూళ్ల లక్ష్మణ్, ప్రిన్సిపల్ గూళ్ల మానస, ఇన్‌ఛార్జి ఎస్.అశోక్, సైన్స్ టీచర్ సాయిప్రసన్న, మ్యాథ్స్ టీచర్ డి.క్శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.



## యూ డైస్ మరియు అపార్‌లపై సమీక్ష సమావేశం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



కోరుట్ల మండల వనరుల కేంద్రంలో మండలం లోని ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అపర్, యూ డైస్ ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ మండలం లోని ప్రతి పాఠశాలలొ నమోదు అయిన ప్రతి విద్యార్థి యూ డైస్ ఆన్లైన్ లొ నమోదు చేసుకొని అపార్ నెంబర్ జెనరేట్ చేసుకోవాలన్నారు .పదవ తరగతి ప్రత్యేక తరగతుల నిర్వహణ ప్రణాళిక ప్రకారం జరగాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. ఆనందరావు, శ్రీనివాస్, కృష్ణమోహన్, భూమయ్య మండల నోడల్ అధికారి మార్గం రాజేంద్రప్రసాద్,ప్రధానోపాధ్యయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా మజ్లిస్ -ఇ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ 67వ వ్యవస్థాపక దినోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త:



ఆల్ ఇండియా మజ్లిస్-ఇ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ 67వ వ్యవస్థాపక దినోత్సవం వేడుకలను ఎఐఎంఐఎం పార్టీ కార్యాలయం కోరుట్ల ప్రెసిడెంట్ ఎంఎ రఫీ ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎంఐఎం కార్యాలయం వద్ద, పట్టణంలోని పలుచోట్ల పోస్టింగ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు కలీం, రహీం, సురేష్, ముజాహిద్, హఫీజ్, ఖురేషి, నిజాం, ఫయాజ్, సమీర్, అక్బర్, నహిద్, షకీల్, ఫిరోజ్, మహబూబ్, సమీర్, అలీ తారఖ్, నదీమ్, హమీద్, కోరుట్ల ఐమిమ్ జి కార్యదర్శి అబ్దుల్ వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## ముప్పిరి తోటలో వృద్ధుడు మృతి

ప్రభాత వార్త ఎలిగేడు:



ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామానికి చెందిన పెద్దోళ్ల పోచయ్య 73 శనివారం మృతి చెందినట్లు జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ తెలిపారు ఎస్సై కథనం ప్రకారం మృతుడు గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండేవాడని భార్య లక్ష్మి లివర్ క్యాన్సర్ తో బాధపడుతూ ఇద్దరం రోగాలతో బాధపడుతున్నాము చనిపోతానని అనేవాడు అన్నాడు ఆరు నెలల క్రితం పొలం వద్ద జారిపడడంతో తొంటికి బలమైన దిబ్బ తగిలి ఇప్పుడిప్పుడే కోరుకుంటుండగా శనివారం మృతుడు పోచయ్య నోటి నుండి నురుగులు రావడంతో భార్య లక్ష్మీ గమనించి కొడుకుతో చెప్పగా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడని తెలిపారు మృతుడు పురుగుల మందు త్రాగాడ గుండెపోటు వచ్చిందా అని మృతుడు భార్య లక్ష్మి ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సనత్ కుమార్ తెలిపారు

## సరస్వతి మాత జాతరలో పాల్గొన్న నరేష్ రెడ్డి

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని దేశాయిపేట గ్రామంలో జరిగిన సరస్వతి మాత జాతరలో టిపిసిసి గల్ఫ్ కన్వీనర్, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు నాయకులను ఘనంగా సన్మానించారు. సరస్వతి స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తేలు నరేష్, చెక్కపెల్లి సంజీవ్, బొమ్మెన ప్రశాంత్, వినయ్ రెడ్డి జమ్మికుంట రమేష్, కోప్పెలా జగన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేష్ రెడ్డి, లక్ష్మారెడ్డి శేఖర్ రెడ్డి, కుంట తిరుపతి, ఏలేటి రఘు నాంచారి శేఖర్, శ్రీనివాస్ భూమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్రింటర్ అందజేత

మేడిపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని కొండాపూర్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలకు రూ.14వేల విలువగల ప్రింటర్ ను కలెక్టర్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ముద్దం తిరుపతి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థుల సహాయార్థం ప్రింటర్ను అందజేయడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రింటర్ ను అందజేసిన తిరుపతిని పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో నలంద హై స్కూల్లో సైన్స్ దినోత్సవ వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా వాణి నగర్ లోని నలంద హై స్కూల్లో శనివారంనాడు ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్ని జంతు శాస్త్రం మరియు వృక్షశాస్త్రం విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు సైన్సు గురించిఅలవాట్లు మరియు విజ్ఞానాన్ని ప్రేరేపించడమే ప్రధాన ఉద్దేశ్యంగా ఈ వేడుకలు చేపట్టబడ్డాయి. ఈ కార్యక్రమంలో నాన్‌సైన్స్ విభాగం విద్యార్థులకు ల్యాబ్‌లలోని స్పెసిమెన్‌లు, వివిధ మోడల్స్, ల్యాబ్ ఆపరేటర్లు ప్రదర్శించి, సైన్స్ సూత్రాలను అర్థం చేసుకోవడానికి సహాయపడింది. అలాగే, కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో క్విజ్ పోటీ కూడా నిర్వహించి, విజేతలను అభినందించారు. తదుపరి సమావేశంలో, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సిని పాల్ వావోలిల్ మరియు తామస్ గారు రామన్ ఎఫెక్ట్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సైన్సు విషయాలను అర్థం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి.నారాయణ**

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీడ్కోలు కార్యక్రమం శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. విద్యార్థులు తమ జీవితంలో వచ్చే చిన్న చిన్న సమస్యలను తట్టుకొని, వార్షిక పరీక్షలు శ్రద్ధగా రాసి మిమ్మల్ని చదివించిన తల్లిదండ్రులకు గొప్ప కానుకగా మీ విజయం ఉండాలని సూచించారు. అదే విధంగా పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకోని రావాలన్నారు. అనంతరం జగిత్యాల జిల్లా ప్రిన్సిపల్ అసోసియేషన్ అధ్యక్షులు వై.రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నత స్థానాలకు ఎదగడానికి మంచి ఉద్యోగాలు చేయడానికి, ఏ రంగంలో అయినా విజయం సాధించడానికి చదివే ముఖ్యమని, ప్రతి ఒక్క విద్యార్థి అది దృష్టిలో ఉంచుకొని శ్రద్ధగా కష్టపడి చదువుకొని అధిక ఉత్తీర్ణతతో మార్కులు సాధించాలని అన్నారు. కళాశాల మాజీ ప్రిన్సిపాల్ కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సరైన ప్రణాళికతో చదివితే పరీక్షల విజయం తథ్యం అన్నారు. స్థానిక ఎస్సై ఎస్. సందీప్ మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తులో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలన్నారు. గత వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి స్వంతగా పారితోషికం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. వేణు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏబీహెచ్ఏ కార్డుల కోసం సీనియర్ సిటిజన్ల పడిగాపులు

**ఆరోగ్య సలహాలు పుస్తకంను ఆవిష్కరించిన హరి ఆశోక్ కుమార్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :

70 ఏళ్ళు నిండిన సీనియర్లు సిటీజెన్ల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎబి హెచ్ ఏ (ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ అనారోగ్య యోజన )పథకం కార్డుల జారీ కోసం సీనియర్ సిటీజేన్లు పడిగాపులు కాస్తున్నారని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు.శనివారం సంఘం కార్యాలయంలో పలువురు 70 ఏళ్ళు దాటిన సీనియర్ సిటీజేన్స్ విలేకరులతో మాట్లాడారు.ఏ.బి.హెచ్.ఏ.కార్డులు గత నెల రోజులు గా ఆన్ లైన్ లో డౌన్ లోడ్ కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన సీనియర్ సిటీజేన్లకు ఆరోగ్య సలహాలు అనే పుస్తకాన్ని సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ దేశంలో 70 ఏళ్ల పై బడిన సీనియర్ సిటీజేన్స్ కోసం ప్రధాన మంత్రి మోదీ ప్రవేశపెట్టిన కేంద్ర ఆరోగ్య భీమా పథకం లో 37 లక్షల మంది అర్హులని,రాష్ట్రంలో 14 వేలకు పైగా నమోదు చేసుకున్నారని వివరించారు.కాగా రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ కి ఏ.బి. హెచ్.ఏ. అనుసంధానం చేస్తేనే కార్డులు డౌన్ లోడ్ అయ్యి వైద్య సేవలు అందుతా యన్నారు.ఇప్పటికే పొరుగు తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో ఎన్టీఆర్ వైద్య సేవా పథకంతో కేంద్ర పథకాన్ని అనుసంధానం చేసి కార్డులను అందిస్తే వైద్య సేవలు అందుతున్నా యన్నారు.దీనిపై రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓ శివశంకర్ ను తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో కలిసి కోరగా సాంకేతిక సమస్య లను తొలగించి త్వరలోనే కేంద్ర పథకం కార్డులు డౌన్ లోడ్ అయ్యే విధంగా చూస్తామని హామీ



ఇచ్చారని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు బొల్లంవిజయ్, పి.సి.హన్మంత్ రెడ్డి, ఎం.డి. యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు,కె.సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్,రాజ్ గోపాల్ చారి,కరుణ, జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, మల్యాల అధ్యక్షుడు దేవా రెడ్డి,దేవేందర్ రావు,నారాయణ,సంజీవ రావు, గౌరీశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రథోత్సవం

రాయికల్ ప్రభాతవార్త :

రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో శనివారం రోజున శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం లో గత మూడు రోజులు మహాశివరాత్రి వేడుకలు మూగిసాయి రథం ముందు ఉత్సవ విగ్రహాల నుంచి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు పురోహితులు అంగడి భువనేశ్వర్, అంగడి పరమేశ్వర్, గురులింగ మఠం వినయ్ కుమార్, గురు లింగమఠం విక్రమ్, లు వేదమంత్రాలు చదువగా మంగళ వాయిద్యాలు, డప్పు చప్పులతో చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన భక్తులు ఓం నమశ్శివాయ అని స్మరిస్తూ రథాన్ని లాగుతూ రథోత్సవం గ్రామంలోని పురవీధుల గుండా గ్రామస్తులకు దర్శనమిచ్చి శ్రీ రాజరాజేశ్వర ఆలయానికి తీసుకొచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ లైశెట్టి శేఖర్,తాజా మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేష్, మాజీ ఎంపీటీసీ బాలే చంద్రశేఖర్, ఫాక్స్ చైర్మన్ రాజలింగం, జగిత్యాల రూరల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిట్యాల భూమయ్య,నామని లక్ష్మీ నరసయ్య,సుమన్, శేఖర్ ప్రసాద్, శ్రీను, వేణు రావు, రేండ్ల రాజం, గొడ్డన్నరాజగోపాల్, పరమేశ్వర్, వేల్పుల ప్రవీణ్, సుతారి రోజా, వేముల సతీష్, మిట్టపల్లి రాజేందర్, బంగ్లా రాజం, గంగరాజం, రాములు, నీలి రెడ్డి, పల్లె రాములు, రాయికల్ పట్టణ మాజీ కౌన్సిలర్ తురక శ్రీధర్ రెడ్డి,బర్కం మల్లేష్,ఆలయ కమిటీ, ఎంబారి వెంకట్ రెడ్డి, కారోబార్ రాజేందర్, హనుమాన్ భజన మండలి భక్తులు, అన్నదాన కమిటీ సభ్యులు గ్రామస్తులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కవులకు పురస్కారం కొత్త ప్రోత్సాహం

**డా. గండ్ర లక్ష్మణ్ రావు**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



నవ కవులకు పురస్కారం కొత్త ప్రోత్సాహం అని డా. గండ్ర లక్ష్మణ్‌రావు అన్నారు.శనివారం కరీంనగర్ లో జరిగిన కవి ఇంటికి కళా శ్రీ అనే కార్యక్రమ నిర్వహణలో బాగంగా కళా శ్రీ సాహితీ వేదిక జగిత్యాల అధినేత గుండేటి రాజు, కొత్త అనిల్ కుమార్‌లు అందించే పురస్కారాన్ని కవి కందూరి వేంకటేశ్వర్లుకు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.గండ్ర లక్ష్మణ్ రావు మాట్లాడుతూ ఖిఖికళాశ్రీ చేస్తున్న కళా సేవలు నవ తరాలకు ఎంతో ప్రోత్సాహన్ని ఇస్తున్నాయనీ. వారి సేవలు ఇంకా కొనసాగాలన్నారు. కొత్త కవులకు పురస్కారం నూతన శక్తిని బాధ్యతను ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో కళాశ్రీ నిర్వాహకులు చిందం సునీత, అయిత అనిత, లక్కరాజు శ్రీలక్ష్మి మూలస్తం లావణ్య, మాడిశెట్టి గోపాల్, కేవెస్ అనంతచార్య, వంగ గీతారెడ్డి,గాజుల రవీందర్, బొమ్మకంటి కిషన్, డా. కల్వకుంట రామకృష్ణలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# మాజీ సర్పంచ్ బీర మల్లయ్యపై దాడిని ఖండిస్తున్నాం

**-యాదవ సంఘం రాయికల్ మండల అధ్యక్షులు వాసరి రవి యాదవ్**

రాయికల్ ప్రభాతవార్త :

రాయికల్ మండలంలోని కుర్మపల్లె కు చెందిన మాజీ సర్పంచ్ బీర మల్లయ్య పై శుక్రవారం సాయంత్రం ఊరి పొలిమేరు లో బ్రిడ్జి వద్ద ముగ్గురు గుర్తు తెలియని దుండగులు దాడి చేయడం శోచనీయమని,అట్టి దాడిని రాయికల్ మండల యాదవ సంఘం ఖండిస్తున్నదని మండలం శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వాసరి రవి యాదవ్, లాల్ చావ్లా రాజేశ్ యాదవ్ లు ఒక ప్రకటనలో తెలిపారు.అట్టి గుర్తు తెలియని వ్యక్తులను, దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని, ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమైనవి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రెబ్బాస్ మల్లయ్య యాదవ్, దంటిక రాజేశం యాదవ్,ఆసరి మల్లేష్ యాదవ్,గడ్డం మల్లారెడ్డి యాదవ్,కొమురయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్ లో ప్రశంసా పత్రం అందుకున్న ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం ఎంపీపీ ఎస్ బీర్పూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి హరిత మిత్ర అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ జగిత్యాల జిల్లాలో బీర్పూర్ మండలం నుండి రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ లో పాల్గొనడం జరిగింది ,ఫిబ్రవరి 28 రోజున సర్ సివి రామన్ జయంతి నేషనల్ సైన్స్ డే సందర్భంగా రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ కార్యక్రమం ఎస్ సి ఈ ఆర్ టి హైదరాబాదులో నిర్వహించారు, ఇందులో సైన్స్ సెమినార్ థీం అయినా "సైన్స్ ఇన్ అవర్ వరల్డ్" లో జూపాక సుదర్శన్ "గుడ్ ఎడ్యుకేషన్ గుడ్ ఫుడ్ ఫర్ స్టూడెంట్స్ రోల్ ఆఫ్ ద టీచర్" టైటిల్ అఫ్ ద టాపిక్ ను రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ లో పాల్గొని ప్రజెంటేషన్ చేశారు, ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఈ వి నరసింహారెడ్డి పాల్గొన్నారని ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ తెలిపారు. ఎస్ సి ఈ ఆర్ టి డైరెక్టర్ జి. రమేష్ , హెచ్ ఓ డి డిపార్ట్మెంట్ మాథ్స్ అండ్ సైన్స్ డాక్టర్ సురేష్ బాబు , నిట్ వరంగల్ ప్రొఫెసర్ సతీష్ కుమార్ చేతుల మీద నుండి ప్రశంస పత్రమును మరియు "సైన్స్ ఇన్ అవర్ వరల్డ్ "పుస్తకమును అందించి అభినందించడం జరిగిందని తెలిపారు. బీర్పూర్ మండలం నుండి సెండ్ సెమినార్ లో పాల్గొని ప్రశంసా పత్రం అందుకున్న ప్రధానోపాధ్యాయులను తన తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలంగాణ రాష్ట్ర డిజిపి డా. జితేందర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల వాసి

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



పట్టణానికి చెందిన ప్రొఫెసర్ రీసెర్చ్ సూపర్ వైజర్ జాతీయ బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జగిత్యాల వాసి తోడేటి శ్రీకాంత్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర డిజిపి డా. జితేందర్ మర్యాద పూర్వ కంగా శనివారం డీజీపీ కార్యాల యంలో కలిశారు.

# మార్చి 28న చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయండి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



మార్చి 28న చలో ఢిల్లీ కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రామిల్ల రాంబాబు పిలుపునిచ్చారు. అలాగే తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ 4వ మహాసభను జయప్రదం చేయాలన్నారు శనివారం మెట్పల్లిలోని పెయింటర్ సంఘం సభ్యులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం కొత్త కమిటీ లో ఎన్నికైన జిల్లా అధ్యక్షులు ఏశమేణి గణేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామిళ్ళరాంబాబు , సభ్యులుమాతంగి శ్రావణ్ లను ఘనంగా శల్వాలతో సన్మానించారు అనంతరం అధ్యక్షులు, కార్యదర్శి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న సంక్షేమ చట్టంలో నిబంధనలు ఆయా రాష్ట్రాలకు అనుకూలంగా మార్పులు చేసుకునే నిబంధనలు ఉన్నవి దేశవ్యాప్తంగా ఒకే పద్ధతిలో ఉండాలని, సభ్యులు నమోదు, సభ్యులకు గుర్తింపు కార్డులు, సభ్యత్వ రెన్యువల్సు, ప్రమాద, నష్టపరిహారంతో పాటు 60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్, వలస కార్మికులు దేశంలో ఎక్కడైనా గుర్తింపు కార్డులు వర్తించే విధంగా ఉండాలని సంక్షేమ బోర్డులను రద్దు చేసే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని ఏఐసీబీసీడబ్ల్యూ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మార్చి 28న పార్లమెంటు ముందు ధర్నా కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీసీ నాయకులు ఎండి ఉస్మాన్ పెయింటర్ సంఘం సభ్యులు బట్టు ముత్తయ్య, గడ్డం రమేష్, దోమ్మాటి నర్సాగౌడ్, జనగం రమేష్, ఎండి హాఫీస్ తదితరులు పాల్గొన్నారు

## ఏల్పీజి డిస్ట్రిబ్యూటర్ల సంఘం ఆధ్యక్షునికి ఘన సన్మానం

మెట్‌పల్లి టౌన్ ప్రభాత వార్త:



డిస్ట్రిబ్యూటర్ల సంఘం నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఊటూరి ప్రదీప్‌ను జగిత్యాల జిల్లా మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి ఘనంగా సన్మానించారు అనంతరం జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు మైలారపు లింబాద్రి మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి గూప్ప2గోప్ప పదవులు చేపట్టాలని అన్నారు ఈ కార్యక్రమం లో మెట్పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు మరియు కార్యవ్నర్గ పాల్గొన్నారు

## పరీక్ష కేంద్రాలను పరిశీలలించిన డిఇఓ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని గోదూర్ పాఠశాల పరీక్ష కేంద్రాలను శనివారం డిఇఓ రాము పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృ షి చేయాలని కోరారు. ఇబ్రహీంపట్నం మండలం లో గలజడ్పీహెచ్ఎస్ గోదూర్ , టీజీఎంఎస్ ఇబ్రహీంపట్నం పదో తరగతి పరీక్ష కేంద్రాలను సందర్శించి సౌకర్యాలను పరిశీలిం చారు. ఆయా పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు ,విద్యార్థులందరూ మంచి ఉత్తిరిణత సాధించాలని తెలిపారు. మండలంలోని జెడ్పీ హెచ్ఎస్ తిమ్మాపూర్ పాఠశాలను సందర్శించి వసతులను పరిశీలించారు. ఆయన వెంట ఎంఈవో మధు తదితరులు ఉన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షునికి సన్మానం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



బిజెపి జిల్లా అధ్యక్షునిగా ఇటీవల నియమకమైన మెట్పల్లి పట్టణానికి చెందిన రాచకొండ యాదగిరి బాబును, బిజెపి సీనియర్ నాయకుడు డాక్టర్ చిట్నేని రఘు శనివారం పట్టణంలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అలాగే గీత కార్మిక సంఘం అధ్యక్షులుగా పూదరి సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా చర్లపల్లి రాజేశ్వర గౌడ్ లను కలిసి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ ,బొడ్ల రమేష్, మిట్టపెల్లి కృష్ణమూర్తి, తొగిటి రమేష్, తదితరులు ఉన్నారు.

## తడి పొడి చెత్తను వేరు చేసి అందజేయాలి

మెట్‌పల్లి టౌన్ ప్రభాత వార్త:



మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ శనివారం 11,వ వార్డులో తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి అవగాహన కలిగిస్తూ ప్రజలు చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని తెలిపినారు కమిషనర్ మాట్లాడుతూ ఈరోజు 11, వార్డులో తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని ఇంట్లో నుండి వచ్చే తడి చెత్త ద్వారా సేంద్రియ ఎరువు తయారుచేసి పట్టణంలోని నాటిన మొక్కలకు వేయడం జరుగుతుందని ఇంట్లో నుంచి వచ్చే పొడి చెత్తను పొడి వనరుల సేకరణ కేంద్రానికి తరలించడం జరుగుతుందని తెలిపారు పారిశుధ్యం పరిశుభ్రత స్వచ్ఛత కోసం మా సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారు క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాము పురపాలిక ద్వారా మేము అందిస్తున్న సేవలపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు స్వచ్ఛ సర్వేక్షన్ 2024 సర్వే ప్రారంభమైంది ప్రజలందరూ మెట్పల్లి మున్సిపాలిటీ చేసే పారిశుద్ధ్య పనులను ఫీడ్ బ్యాక్ అనగా మీ మొబైల్ ఫోన్ నుండి క్యూఆర్ కోడ్ ఉపయోగించి అభిప్రాయము తెలియజేయగలరు మరియు ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం అశోక్ నరసయ్య పట్టణ ప్రజలు పాల్గొన్నారు

# మెట్‌పల్లి వార్త

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా

**-చిట్టపూర్ నూతన ||కేవీ బ్రేకర్ ప్రారంభం.**

**-జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ. సాలియనాయక్**

మెట్ పల్లి(మల్లాపూర్), ప్రభాతవార్త:



వేసవికాలం సమీపిస్తున్న దృష్ట్యా జిల్లాలోని ప్రజలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ శాలియా నాయక్ అన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో బాగంగా మల్లాపూర్ మండలంలోని రాఘవపేట్ సెక్షన్ పరిధిలోని చిట్టాపూర్ 33/11కేవీ సబ్ స్టేషన్ లో అదనపు నూతన 11కెవి బ్రేకర్ ను జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ సాలియ నాయక్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రితం వరకు చిట్టాపూర్ గ్రామానికి , వ్యవసాయానికి ఒక్కటే బ్రేకర్ ఉండేదని, దీని వల్ల గ్రామ ప్రజలకు అంతరాయం కలిగే అవకాశం ఉండటంతో, గ్రామానికి , వ్యవసాయానికి వేరు వేరు బ్రేకర్ లను ప్రతిపాదించడం జరిగిందన్నారు. ప్రస్తుత నూతన బ్రేకర్ వల్ల చిట్టపుర్ గ్రామ ప్రజలకు అంతరాయం లేని, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయబడుతుందని తెలిపారు. చిట్టాపూర్ గ్రామానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయడం వల్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లీ ఏ డీ ఈ మనోహర్ , డీ ఈ గంగారాం , డీ ఈ ఏం ఆర్ టి రవీందర్, ఏ ఈ సంతోష్ , విద్యుత్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు. జిల్లా విద్యుత్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్.... జిల్లా విద్యుత్ అధికారులందరితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్ ఈ శాలియా నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా.. ఇంటర్మీడియట్ పరీక్షల సెంటర్స్ తనిఖీ చేసి, అలాగే రంజాన్ మాసం మొత్తం ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయవలసిందిగా అధికారులందరిని ఆదేశించారు. ప్రతి ఒక్క సిబ్బంది హెడ్ క్వార్టర్స్ లో తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు... వినియోదారులకి ఎలాంటి విద్యుత్ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 1912 కి సంప్రదించవలసిందిగా సూచించారు.

## నాలుగు రోజుల పాటు సైకాలజిస్టులకు శిక్షణ

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈనెల 10 నుండి 13 వరకు సైకాలజిస్టులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలంగాణ సైకాలజిస్ట్సు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రాంచందర్, రాష్ట్ర నాయకులు మేజిక్ రాజా ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని సైకాలజిస్టుల నైపుణ్యాభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ సైకాలజిస్ట్సు అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తోందని వారు పేర్కొన్నారు. సంఘ సభ్యుల నైపుణ్యాల పెంపుదలకుగాను నిరంతరంగా శిక్షణలు అందిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా హైదరాబాద్ లో ఈ నెల 10 నుండి 13వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ట్రెనింగ్ ఆఫ్ ట్రైనర్స్ (శిక్షకులకు శిక్షణ) నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిక్షణ ద్వారా స్వీయ అవగాహన పెంపొందించుకోవడం, వ్యక్తిగత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్టులే కాకుండా నాన్‌సైకాలజిస్టులు, శిక్షకులుగా ఎదగాలనుకునే ఉత్సాహవంతులు, ప్రొఫెషనల్స్, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, స్వీయ అభివృద్ధి చెందాలనుకునే వారు హాజరు కావచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 9533660938 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

# పొలాలు ఎండుతున్నాయి.. సాగు నీరు అందిచేలా చర్యలు తీసుకోవాలి

## బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:

పొలాలు ఏడిపోతున్నాయని వెంటనే సాగు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి కోరారు. శనివారం కలెక్టరేటులో రైతులతో కలిసి గోపి మాట్లాడుతూ రైతులు యాసంగి పంటలకు సరిపడా నీళ్ళ లేక ఎల్లారెడ్డిపేట మండలం అక్కపెల్లి , బుగ్గరాజేశ్వర తండా, అల్మాస్ పూర్, కిష్టునాయక్ తండా, రాజన్నపేట, బాకురపల్లితండా రైతులందరూ ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఏదైతే మల్కపేట రిజర్వాయర్ నుండి సింగసముద్రం చెరువుకు వెళ్లే కాలువలో మీరు కొద్దిగా నీళ్ల విడిచిన తర్వాత ఆపివేయడం వలన పైన తెలిపిన గ్రామాలకు చెందిన రైతులు దాదాపు 3040 లక్షల రూపాయలు ఖర్చులు వెచ్చించి పైప్ లైన్లు వేసుకున్నారని ప్రస్తుతం నీటిని ఆపివేయడం వల్ల వరి పొలాలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇల్లంతకుంట మండలం రైతుల కోసం రంగనాయక సాగర్ నుండి 11వ ప్యాకేజ్ కింద దాచారం, బోడుమీదిపల్లె నుండి నరసింహులపల్లి వరకు కాల్వను నిర్మాణం చేసి రైతులకు నీళ్ల వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని



కావున మిడ్ మానేరు నుండి మల్కపేట రిజర్వాయర్నకు వాటర్ పంప్ చేసి ఈ రైతులను నష్టపోకుండా కాపాడవలసిందిగా భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ నుండి మేము గౌరవ కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

# సిరిసిల్ల వార్త

## హాల్ టికెట్ల కొరకు ఇంటర్మీడియట్ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దు

**-సమయానికి ప్రత్యేక బస్ సౌకర్యం కల్పించాలి**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మనోజ్ కుమార్**

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపెల్లి మనోజ్ కుమార్ శనివారం రోజు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మార్చి 5 బుధవారం రోజు నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం అవుతు న్నాయని పరీక్షలకు ముందు విద్యార్థులను ఆయా కళాశాల యాజమాన్యం హాల్ టికెట్ల విషయంలో ఇబ్బందులకు గురిచేయద్దని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మార్గాలలో ఆర్ టి సి అధికారులు విద్యార్థులకు సమయనుకూలంగా ప్రత్యేక బస్సు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాభిన్సన్, నవీన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## విద్య హక్కు చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



విద్య హక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆంగూరి రంజిత్ అన్నారు. కార్పొరేట్ విద్యా వ్యవస్థలపై చర్యలు తీసుకోవాలని శనివారం జిల్లా విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న చైతన్య నారాయణ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలని అన్నారు. శ్రీ చైతన్య,నారాయణ మరియు ఇతర ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారు అని అన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొబ్బల ప్రవీణ్ ,జాషువా, నివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ కోసం అమరులైన వీరులకు జోహార్లు

**గద్దరాశి భగవంతం మండల అధ్యక్షులు**

వీర్నపల్లి ప్రభాత వార్త:



జాతి వర్గీకరణ కోసం పోరాడి అశువులు భాసిన వీరుల త్యాగాలు మరువలేనివని మాదిగ జాతి మనుగడ భూమిపై ఉన్నన్ని రోజులు రాబోయే భవితరాలు వర్గీకరణ ఫలాలు పొందుతారని మండల ఎమ్మార్పిస్ అధ్యక్షులు భగవంతం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట శనివారం రోజు మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మాట్లాడరు ఉద్యమ పోరాటంలో అమరులైన వారికీ ఘన నివాళులు అర్పించరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణ కోసం 28 ఏళ్ల నుంచి పోరాడి అసువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గంగ రాజు, చంద్రయ్య, రాజం, రాజయ్య, రాజేష్, నరేష్,కుమార్, పోషయ్య, రాజం తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తత, అవగాహన ద్వారా సైబర్ నేరాలను అరికట్టవచ్చు

**– జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



జిల్లా ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, భయమే పెట్టుబడిగా సాగుతున్న సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయడానికి సైబర్ నెరలపై అవగాహన పెంచుకోవలని, అప్రమత్తత, అవగాహన ద్వారానే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చుని, సైబర్ నేరం జరిగిన గంటలోనే ఫిర్యాదు చేయడం ద్వారా స్కామర్ అకౌంట్ ను ఫ్రీజ్ చేసి పోయిన డబ్బు రికవరీ సులభతరమవుతుందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోయారా? మీ డబ్బును పోగొట్టుకున్నారా? అయితే వెంటనే 1930 కు కాల్ చేయాలని సైబర్ గవర్నమెంట్ ఇన్ వెబ్ సైట్ లో ఫిర్యాదును నమోదు చేయండం ద్వారా మీ డబ్బును తిరిగి పొందే ఆస్కారం ఉంటుందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో వారం రోజుల వ్యవధిలో జరిగిన కొన్ని సైబర్ నేరాలు జరిగాయని తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ నేత జూపల్లి రాజేశ్వర్ రావు బియ్యం వితరణ

**-బాధిత కుటుంబానికి 12వేల రూపాయల ఆర్థిక సాయం అందజేత**

తంగళ్ళపల్లి, మార్చి 01, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామానికి చెందిన రాగుల దేవయ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నెల రోజులపాటు కరీంనగర్ సర్కార్ దవాఖానలో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నేత జూపల్లి రాజేశ్వర్ రావ్ పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని, సోషల్ మీడియా వేదికగా కలెక్ట్ చేసిన 12 వేల రూపాయల మొత్తాన్ని బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నేతలు మందాటి తిరుపతి యాదవ్, జూపల్లి రాజేశ్వర్ రావు లు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత పేద కుటుంబానికి సాయం అందించి అండగా నిలిచిన జూపల్లి రాజేశ్వర్ రావు, మందాటి తిరుపతి యాదవ్ లకు గ్రామస్తులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు ఆత్మకూరి నాగరాజు, నక్క సురేష్, గాదం తిరుపతి, రాజు, కావటి మల్లేశం, గుండవేని మహేష్, ఆత్మకూరి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు..

## గాలిపెల్లి సొసైటీ హడ్ హాక్ కమిటీ ఎన్నిక

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని గాలిపెల్లి శ్రీ వేణుగోపాల స్వామి సీడ్స్ ఫార్మర్ సొసైటీ కి నూతన హడ్ హాక్ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. హడ్ హాక్ కమిటీ కి 5 గురు రైతుల సభ్యులు ఎన్నుకోగా, వారిలో ఒక్కరు చైర్మన్ గా జంగారి కిష్టా రెడ్డి, సభ్యులుగా సింగిరెడ్డి రమణారెడ్డి, పల్లె మధుసూధన్ రెడ్డి, బద్ధం అనంతరెడ్డి, బద్ధం సుభాష్ చంద్రా రెడ్డి లు ఎన్నికయ్యారని ఎన్నికల పరిశీలకులు జిల్లా సహకార సంఘం అధికారి లచ్చయ్య పేర్కొన్నారు . ఈ కమిటీ సొసైటీ లో వున్న సభ్యుల ఓటరు జాభితా ను తయారు చేయాలని సూచించారు. అదే విధంగా నెల రోజుల్లోపు ఎన్నికలు నిర్వహించుకునేంత వరకు హడ్ హాక్ కమిటీ బాధ్యత లు ఉంటాయని లచ్చయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, రాములు, చంద్రారెడ్డి, రవీందర్ రెడ్డి, సీఈవో మల్లేశం ఉన్నారు .

## వడ్డీ వ్యాపారస్తులపై చర్యలు తప్పవు

ఎస్ఐ కదిరే శ్రీకాంత్ గౌడ్

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**

అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎసై శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు .మండలములోని రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన వడ్డీ వ్యాపారి గడ్డమీది వెంకటేశంపై శనివారం కేసు నమోదు చేశామన్నారు . విశ్వసనీయ సమాచారం మేరకు తన ఇంటిలో తనిఖీ చేపట్టగా అతని వద్ద విలువైన ప్రామిసరీ నోట్స్ మరియు బాండ్ పేపర్స్ విలువైన బుక్కులు లభించినట్లు ఎసై తెలిపారు. సీజ్ చేసి అతని పై కేసు చెయ్యడం జరిగిందన్నారు. ఎవరైనా అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చినట్లయితే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు.

# మహిళా సంఘాల పని తీరు మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు

**-15 లోపు బ్యాంకు లింకేజీ రుణ లక్ష్యాలను పూర్తి చేయాలి**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- డిఆర్‌డిఏ, సె సిబ్బంది పని తీరుపై రివ్యూ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



మహిళా సంఘాల పనితీరు మెరుగు పరిచేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాలపై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో 202425 ఆర్థిక సంవత్సరానికి బ్యాంక్ లింకేజ్ నిర్దేశించుకున్న లక్ష్యంలో ఇప్పటి వరకు 90శాతం మేర రుణాలు పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, పెండింగ్ 10శాతం బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ మార్చి 15 వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపెల్లి జిల్లాలో ఉన్న 1.34శాతం ఎన్పిఎ లను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్‌పిఎలు అధికంగా ఉన్న సిసిలు ప్రత్యేక శ్రద్ధ వహించి నెల రోజులలో వాటిని 1శాతం లోపు తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. స్త్రీ నిధి రుణాల రికవరీ 72శాతం నుంచి 80శాతం పెంచడంపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసిన యూనిట్లు లాభదాయకంగా నడిచేలా వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద పెట్రోల్ బంక్, గ్యాస్ ఏజెన్సీ , 2డెరీ ఇటువంటి పెద్ద పెద్ద యూనిట్ల స్థాపనకు చర్యలు చేపట్టాలని అన్నారు. వివహబ్ ద్వారా శిక్షణ అందించేందుకు వీలుగా జిల్లాలో వందమంది మహిళలను సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ముత్తారం మండలంలోని మిర్చి యూనిట్ ఏర్పాటుకు మహిళా సంఘాల ద్వారా 7.5 లక్షల రూపాయల డిపాజిట్ చెల్లించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ కోసం క్లాత్ వారం రోజులలో జిల్లాకు చేరుకుంటుందని, విద్యార్థుల కొలతలు సరిగ్గా తీసుకొని నాణ్యతతో కూడిన యూనిఫాం విద్యార్థులకు అందేలా మహిళా సంఘాల ద్వారా కుట్టు పని జరగాలని అన్నారు . ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు మంథని మండలంలోని సిరిపురం, శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, అడిషనల్ డిఆర్‌డిఓ రవికుమార్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాల నిర్వహణపై అధికారులకు అవగాహన

**- పట్టణాన్ని సందర్శించిన 7 మున్సిపాలిటీలకు చెందిన మున్సిపల్ కమిషనర్లు, అధికారులు**

కోరుట్ల, ప్రభాతవార్త:

కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ టికె శ్రీదేవి ఆదేశాల మేరకు కోరుట్ల మున్సిపాలిటీలో ఘన వ్యర్థాల నిర్వహణ కు సంబంధించి అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంపోస్టింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ హేమలత కంపోస్టిక్ సంబంధించిన నిర్వహణ ఏ విధంగా చేపట్టాలనే అంశంపై అవగాహన కార్యక్రమానికి వివిధ మున్సిపాలిటీ నుంచి వచ్చిన మున్సిపల్ కమిషనర్లకు శానిటేషన్ విభాగానికి సంబంధించిన అధికారులకు అవగాహన కల్పించారు. కంపోస్టింగ్ విధానం కోరుట్లలో ఏ విధంగా జరుగుతుంది స్వయంగా తెలుసుకోవడమే కాకుండా డిఆర్సి సిని కూడా సందర్శించారు. అంతేకాకుండా డిఆర్ సిసి నందు ఏ విధంగా రీసైక్లింగ్ పంపుతున్నారు అనే విషయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, వివిధ మున్సిపాలిటీలకు చెందిన



మున్సిపల్ కమిషనర్లు, డిఈలు, ఏఈలు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్లు, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలి

**యూనిక్ డిసేబులిటీ ఐ.డి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రతి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలని పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య అన్నారు.శనివారం సేర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ..ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. సేర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ, దివ్యాంగులకు సదరం సర్టిఫికేట్ బదలు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరన్ సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీ కు బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శ కాలను పాటించాలని అన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరన్ సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి అడ్రస్ కు అందుతుందని ఆమె తెలిపారు. అందులకు విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు



చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూడిఐడి జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28,2025 వరకు జారీ చేసిన సదరన్ సర్టిఫికెట్లతో చేయుట పెన్షన్, ఇతర సదుపాయాలను మన రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు తప్పనిసరి అని అన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్ ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఏవోలకు , సీసీలకు ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూ.డి.ఐ.డి దరఖాస్తుల నమోదు పై అవగాహన శిక్షణ అందించాలని అన్నారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు అప్పుడు దివ్యాంగులకు కుర్చీలు త్రాగు నీరు ఇటువంటి వస్తువులు కల్పించాలని అన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి నూతనంగా కావాల్సిన వస్తువుల ప్రతిపాదనలు అందజే యాలని ఆమె కలెక్టర్లకు సూచించారు. నూత నంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరేట్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ. రఘు వరుణ్ , ఆర్ ఎం ఓ సుమన్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం అందించాలి

**-జిల్లా వైద్యాధికారి రజిత**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



పట్టణంలోని సుందరయ్య నగర్ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారిని రజిత శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ సుందర నగర్ పిహెచ్ కు వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించి మందులను అందించాలని వైద్యులకు సూచించారు . అంగనవాడి కేంద్రంలో పిల్లల వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో మిగిలిపోయిన 05 సంవత్సరాల పిల్లల టీకాలు వెయ్యని పిల్లల వివరాలు తీసుకున్న వారి వివరాలు పర్యవేక్షించినారు. టీకాలు ఇచ్చిన తర్వాత 2 గంటల వరకు అబ్జర్వేషన్ లో ఉంచవలసిందిగా సూచించారు. టీకాలు వేసిన తర్వాత ప్రతికూల సంఘటనలు జరిగితే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సిరిసిల్ల గాని చికిత్స కొరకై తీసుకువెళ్లాలన్నారు.

# పరీక్షల సన్నద్ధతపై విద్యార్థులకు అవగాహన

**-డీఈవో మాధవి**

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలకు



జిల్లా విద్యాధికారి మాధవి శనివారం పాఠశాలను సందర్శించి ఈ విసిట్లో భాగంగా విద్యార్థినుల పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రీఫైనల్ మార్కులను సమీక్షించి విద్యార్థినిలకు పరీక్ష సన్నద్ధత పై పలు సలహాలు సూచనలు చేసి అదేవిధంగా కొలనూరు జిల్లా పరిషత్ పాఠశాల లో ఆకస్మిక తనిఖీ చేసి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడుతూ మార్చి 21 నుండి జరగబోయే పబ్లిక్ పాఠశాలలో ఏ విధంగా సంసిద్ధులు అవుతున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు 10 జీపిఏ వచ్చే విధంగా విద్యార్థులు సన్నద్ధులు కావాలని సూచించారు అలాగే పాఠశాల ఆవరణలను పరిశీలించారు పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల కు డిఇఒ. మాధవి ఆల్ ది బెస్ట్ చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి కే జ్యోతి కొలనూరు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు ఉన్నారు

# సింగరేణి సివిల్ జిఎం పర్యటన

గోదావరిఖని, ప్రభాతవార్త:

రానున్న వేసవి కాలంలో సింగరేణి ఆర్జీ 1, 2, 3 ఏరియాల్లోని కార్మిక కాలనీల ప్రజలకు మంచి నీటి సమస్య తలెత్తకుండా సత్వర చర్యలు చేపట్టేందుకు కొత్తగూడెం నుంచి జిఎం సివిల్ సూర్య నారాయణ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా గోదావరిఖని వద్ద గల గోదావరి నదిని సందర్శించారు. వేసవిలో తీసుకోవాల్సిన చర్యలపై సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గోదావరి నీటి ఎద్దడి సమస్య కారణంగా ఇతర పద్ధతులు ఉపయోగించుకొని వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం సివిల్ నాగేశ్వర్ రావు, ఆర్జీ 1 సివిల్ వసంత్ కుమార్, ఆర్జీ 2 సివిల్ ధనుంజయ్, ఆర్జీ 3 సివిల్ రాజేంద్ర కుమార్, ఇతర సివిల్ అధికారులు, సూపర్ వైజర్స్ ఉన్నారు.



## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లిలీదీకాలనీలోని సెయింట్ ఆంటోనీ హై స్కూల్ గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. బీలీ కరస్పాండెంట్ జి. రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా.. ముఖ్యఅతిథిగా



బిషప్ ఆఫ్ వరంగల్ ఆర్చ్ ఎలెక్ట్ ఆఫ్ విశాఖపట్నం ప్రెసిడెంట్ డాక్టర్ ఉడుమల్ల బాల హాజరయ్యారు..మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యతోపాటు కల్చర్ ఆక్టివిటీస్ ను కూడా తమ స్కూల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. చిన్నారులు మానసికంగా శారీరకంగా దృఢత్వంగా ఉండటానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. చిన్న వయసులోనే స్టూడెంట్స్ గ్రాడ్యుయేషన్ కావడం చాలా అద్భుతంగా ఉందని.. కల్చర్ ఆక్టివిటీస్ పట్ల విద్యార్థులకు ఆసక్తి పెరుగుతుందని ప్రిన్సిపల్ రంజిత్ రెడ్డి తెలిపారు. అనంతరం చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వార్ వన్ సైడ్ గెలుపు మనదే

### కాంగ్రెస్ శ్రేణులకు విఎన్ఆర్ పిలుపు గెలుపుపై నరేందర్ రెడ్డి భరోసా

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

ఈనెల 27 న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ జరిగిందని.. గెలుపు కాంగ్రెస్ పార్టీ దేనని ,కార్యకర్తలంతా సంబరాలకు సిద్ధంకావాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.. శనివారం కలెక్టరేట్ వద్ద గల ఓ హోటల్ వద్ద కార్యకర్తలతో సరదాగా చాయ్ తాగుతూ చిట్ చాట్ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు నుండే తన ప్రచారం ఉమ్మడి నాలుగు జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లోని ఉద్యోగ, నిరుద్యోగ పట్టబద్రులను ప్రత్యక్షంగా కలిసి తాను ఎమ్మెల్సీ గా గెలిస్తే ఎలాంటి ప్రణాళికతో ముందుకెళ్తానో చెప్పడం



జరిగిం దన్నారు.వారంతా తన అభ్యర్థనను 27న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత వేశారని రేపటి కౌంటింగ్ లో తాను మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు..గతంలో ఎన్నడూ లేనంతగా శాతం పెరిగిందన్నారు.. బిజెపి బీఎస్పీ పార్టీల అభ్యర్థులు సోషల్ మీడియా వేదికగా తన పై చేసిన ఆరోపణలను,విష ప్రచారాన్ని పట్టభద్రులు నమ్మలేదని ఓటరు సైలెంట్ గాఓటు వేసి తన పని తాను చేసుకొని వెళ్లాడని తన గెలుపును జీర్ణించుకోలేని వారే ఓడిపోతున్నాడని, మూడో స్థానానికి వెళుతున్నాడని గ్లోబల్ ప్రచారానికి తెర లేపారని మండిపడ్డారు. కోట్ల రూపాయలతో పట్టుపడ్డ.ప్రతిపక్షాలకంటే చేసింది నేరం కాదని.. తాను ఫోన్ లిఫ్ట్ చేయడని... తన కళాశాలలో ఫీజులు తక్కువ చేయడని విష ప్రచారం చేస్తున్నారని,అవన్నీ పట్టబద్రులు పట్టించుకో లేదన్నారు.తన ప్రచారంలో అల్ఫోర్స్ కుటుంబ సభ్యులతో పాటు,కాంగ్రెస్ శ్రేణులు అంతా కష్టపడి తనకు మద్దతుగా నిలిచారని తెలిపారు. వారందరికీ తాను రుణపడి ఉంటాననిపేర్కొన్నారు.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియాగాంధీకి విజయాన్ని బహుమతి ఇస్తానని అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డిజిపి డా. జితేందర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల వాసి

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**

పట్టణానికి చెందిన ప్రొఫెసర్ రీసెర్చ్ సూపర్ వైజర్ జాతీయ బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జగిత్యాల వాసి తోడేటి శ్రీకాంత్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర డిజిపి డా. జితేందర్ మర్యాదపూర్వకంగా శనివారం డీజీపీ కార్యాలయంలో కలిశారు.

## 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

**శంకరపట్నం, ప్రభాతవార్తం**

కరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో "ఆనందోత్సవం" పేరుతో 10వ తరగతి, ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



కార్యక్రమం శనివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. 9వ తరగతి, ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మార్చిలో జరగనున్న పరీక్షలకు ముందు విద్యార్థులకు ఉత్సాహాన్ని అందించడమే ఈ వేడుక ముఖ్య ఉద్దేశం.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వి. సరిత ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల పరీక్షల గురించి మాట్లాడుతూ, అందరూ మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలు, జానపద నృత్యాలు, డీజే పాటలతో అలరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రంను సందర్శించిన కలెక్టర్

**కరీంనగర్,ప్రభాతవార్త:**

కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో గల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్



పమేలా సత్పతి శనివారం సందర్శించారు. కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. కౌంటింగ్ కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన పిజియన్ బాక్స్ లను, సి సి కెమెరాలని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 3 నుండి జరగబోయే కౌంటింగ్ కోసం మైక్రో అబ్జర్వర్లు, సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రాడ్యుయేట్ ఓట్ల కోసం మొత్తం 21 టేబుళ్లు, టీచర్స్ 14 టేబుల్లు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి టేబుల్ వద్ద మైక్రో అబ్జర్వర్, సూపర్వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు విధులు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియకు సుదీర్ఘ సమయం పట్టే అవకాశం ఉన్నందున కౌంటింగ్ సిబ్బంది 3 షిఫ్ట్ లలో విధులు నిర్వహిస్తారని వెల్లడించారు. ఈ సందర్శనలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మీ కిరణ్, ఆర్డీఓ మహేశ్వర్ పాల్గొన్నారు. చీ

## మృతుడు కుటుంబానికి బీమా డబ్బులు అందజేత

**శంకరపట్నం, ప్రభాతవా**

మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన బొంగోని చక్రపాణి (55) ఇటీవల మరణించగా, శనివారం ఆయన కుటుంబానికి పొదుపు సంఘం ద్వారా ఆర్థిక సహాయం అందించారు. కేశవపట్నం పురుషుల పొదుపు సంఘంలో సభ్యుడిగా ఉన్న చక్రపాణి సామూహిక బీమా కలిగి ఉన్నారు. రావలసిన బీమా డబ్బులు రూ.70,000 మృతుడి భార్య బొంగొని కళావతి, కొడుకు బన్నీలకు పురుషుల సంఘం అధ్యక్షుడు పాలకవర్గం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రాచర్ల మల్లేశం, ఉపాధ్యక్షుడు రాచర్ల వెంకటేశం,పాలకవర్గం సభ్యుడు మేకల రమేష్, ఘనకుడు రాజేష్, సంఘం సభ్యుడు బుర్ర సత్యనారాయణ గౌడ్ లు పాల్గొన్నారు.






## ముదిరాజ్ జండా అంటే మాకు గౌరవం

### వాహనం తనిఖీలో భాగంగా జరిగిన తప్పిదం

**చిగురుమామిడి, ప్రభాత వార్త**

చిగురుమామిడి మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధులు పొన్నం శ్రీనివాస్ మాట్లాడుతూ గత నాలుగు రోజుల కిందట జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానిక కాంగ్రెస్ నాయకుడికి సంబంధించిన నంబర్ ప్లేట్ లేని కారులో అనుమానంతో ఏదో తరలిస్తున్నట్లుగా భావించి బీజేపీ



కార్యకర్తలు నాయకులు పోలీసులకు పట్టించే క్రమంలో అట్టి వాహనంను తనిఖీ చేస్తున్న సమయంలో సదరు కాంగ్రెస్ నాయకులు పారిపోవడం జరిగిందన్నారు. కారు డిక్కీ ఓపెన్ చేయగా, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కరపత్రాలతో బాటుగా మూడు వేరు వేరు నంబర్ ప్లేట్లను గుర్తించి మీడియా మిత్రులకు చూపించే క్రమంలో ముదిరాజ్ కండువాలు కింద పడిన విషయం వాస్తవం అని, కానీ ముదిరాజ్ జండాలను కాలితో తొక్కడం జరగలేదని, జండాలు కింద పడవేసిన విషయం లో బీజేపీ నాయకులు దానికి భారతీయ జనతా పార్టీ చిగురుమామిడి మండల పక్షాన విచారణ వ్యక్తం చేస్తూ చింతిస్తున్నాం అని, చిగురుమామిడి మండలంలో ఉన్నటువంటి ముదిరాజు సంఘం పెద్దలు పెద్ద మనసుతో ఇట్టి విషయాన్ని అర్థం చేసుకుంటారని, ముదిరాజ్ జండా అంటే మాకు గౌరవం అని విజ్ఞప్తి చేయడం జరుగుతుందన్నారు.ఎమ్మెల్సీ ఎలక్షన్ టైంలో, ఎలక్షన్ కోడ్ ను ఉల్లంఘిస్తూ, గతంలో రాజ్యాంగబద్ధంగా ప్రజాప్రతినిధులుగా గెలుపొంది, రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతూ ఉద్దేశపూర్వకంగా, ముదిరాజ్ కండవాలను నంబర్ ప్లేట్ లేని కార్లో పెట్టి ముదిరాజుల ఆత్మ గౌరవాన్ని మంట కలిపే విధంగా వ్యవహరించినటువంటి, ఆ వ్యక్తి ముందుగా చిగురుమామిడి ముదిరాజ్ జాతికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. మత్స్యశాఖ చేపల పంపక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వానికి 250 కోట్లు మంజూరు చేయడం జరిగింది. అంతేకాకుండా ముదిరాజ్ కులానికి పెద్ద పీఠ వేస్తున్నది కేవలం పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమే అని తెలియజేయడం జరుగుతుందని, చిగురుమామిడి మండలంలోని ముదిరాజులను, ముదిరాజు విజ్ఞానవంతులను ఆలోచించవలసిందిగా చిగురుమామిడి భారతీయ జనతా పార్టీ నుండి కోరడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో చెరుకు రాజయ్య ముదిరాజ్, మల్లం సతీష్ ముదిరాజ్, గుళ్ళ సాయికృష్ణ ముదిరాజ్, పెసరి హరీష్ ముదిరాజ్, గందె చిరంజీవి ముదిరాజ్ ,బొల్లి సాయి ముదిరాజ్, గర్దాసు సతీష్, బుధార్థి మహేందర్, సందేవేని బాలయ్య, దొంత కరుణాకర్, ముదిగిరి రాజు, సిద్దెంకి అనిల్, కోయాడ నాగార్జున, పైడిపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు క్షేత్ర సందర్శన..

**మానకొండూర్,ప్రభాతవార్త:**

మానకొండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( బాలురు) విద్యార్థులు శనివారం క్షేత్ర పర్యటన చేపట్టారు. తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలోని కరీంనగర్ డెయిరి పాల ఉత్పత్తిదారుల సంస్థ ను విద్యార్థులు సందర్శించారు. అలాగే కరీంనగర్ లోని మహిళా పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐ, జిల్లా సైన్స్ మ్యూజియం ను సందర్శించారు. పీఎం శ్రీ పథకంలో భాగంగా విద్యార్థులకు వివిధ సంస్థల అవగాహన కొరకు ఈ క్షేత్ర పర్యటన చేపట్టడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు డి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభాగ్యులపాలిటి ఆత్మబంధువు..

**పరికిపండ్లకు ఘనంగా జన్మదిన వేడుకలు.. మహాఅన్నదాన కార్యక్రమాలు... వందల సంఖ్యలో హాజరైన పేదలు..**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

భారతపౌరుడు తెలంగాణ బిడ్డ అని చెప్పుకోవడానికి గర్వించదగ్గ పేద, మధ్యతరగతి కుటుంబంలో పుట్టి పెరిగి, అత్యున్నత చదువులు చదివి, ఐఏఎస్ సాధించి, ఆ రాష్ట్రంలో కలెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టి 25వసంతాలు ఒకే రాష్ట్రంలో పూర్తి చేసుకుని, ఆ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా సేవలందిస్తున్న కరీంనగర్ ముద్దుబిడ్డ అంతర్గామ్ ఆత్మబంధువు పరికిపండ్ల నరహరి కరీంనగర్ జిల్లాలో గత 15 సంవత్సరాలుగా ఆలయ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ స్థాపించి, అభాగ్యపాలిటి ఆత్మబంధువుగా వారి గుండెల్లో చిరస్థాయిగా చెరగని ముద్ర వేసుకోవడంతో శనివారం హుజురాబాద్ పాత తాలూకా పరిధిలోని వందలాది మంది అభాగ్యులు ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర (శివాలయం) మహాదేవుని ఆలయంలో నరహరి 50వ జన్మదినం సందర్భంగా మహాన్యాస పూరక రుద్రాభిషేకాలు, మహాఅన్నదాన, వస్త్రదాన కార్యక్రమాలు కనివిని ఎరుగని రీతిలో నిర్వహించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని రామగుండం మండలం బసంత్‌నగర్ గ్రామంలో పుట్టి పెరిగిన నరహరి మధ్యప్రదేశ్ రాష్ట్రంలో పలు జిల్లాలో ఉత్తమ కలెక్టర్‌గా సేవలందించి, ఇండోర్ జిల్లాలో అత్యుత్తమైన ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేపట్టి, దేశంలోనే ఇండోర్ పట్టణాన్ని మొదటి వరసలో నిలిపిన పరికిపండ్ల నరహరికి ఆ రాష్ట్ర ప్రభుత్వం అనేక పురస్కరాలతో సత్కరించారు. పలు ప్రభుత్వ



శాఖలలో ప్రిన్సిపల్ సెక్రటరీగా సేవలందిస్తూ, వందలాది కిలోమీటర్లు విస్తరించి ఉన్న మధ్యప్రదేశ్‌లోని చెంబల్ లోయలో ఆనాగారిన ఆదివాసీ (ఠాగూర్) గూడాల ప్రజలకు వేలాది కోట్ల రూపాయలు వెచ్చించి, సురక్షితమైన తాగునీరు, మంచినీటి పథకాన్ని అందించిన ఈ ప్రభుత్వ అధికారి మన తెలంగాణ బిడ్డ పరికిపండ్ల నరహరి చెంబల్ లోయల్లో వందల సంవత్సరాలుగా బందిపోట్లుగా మారి, దొంగతనాలే వృత్తిగా ఎంచుకున్న వందలాది కుటుంబాలకు కౌన్సిలింగ్‌లు నిర్వహించి, జనజీవన స్రవంతిలోకి తీసుకువచ్చి, నేడు వ్యవసాయ రైతులుగా, వ్యాపారులుగా, చిరు ఉద్యోగులుగా వాళ్లను తీర్చిదిద్దిన ఘనత నరహరికే చెల్లుతుంది. చెంబల్ లోయల్లో పూలాందేవి, మల్కాన్‌సింగ్‌లాంటి మహాబందిపోట్లు ఏలిన ఆ లోయల్లో ఈ రోజు సాముహిక వ్యవసాయాలు ఆ ప్రాంత ఠాగూర్‌లు సాగుచేస్తున్నారు. ఆ రాష్ట్రం నుండి ఐఏఎస్ క్యాడర్‌లో తెలంగాణ ప్రాంతానికి ఎన్ని సార్లు రావడానికి ప్రయత్నించినప్పటికి అక్కడి పాలక ప్రభుత్వాలు ఈ అధికారిని ఆ రాష్ట్రం నుండి మరో చోటుకి వెళ్లకుండా వచ్చిన ప్రతి ప్రభుత్వం 25ఏళ్లుగా నరహరిని ఆ రాష్ట్రంలోనే ఉండిపోవడంతో, జన్మనిచ్చిన గడ్డకు, ఈ ప్రాంత ప్రజలకు ఎదైన సేవ చేయాలన్న దృడ సంకల్పంతో, స్వచ్ఛందంగా ఆలయ ఫౌండేషన్ నెలకొల్పి, విద్య, వైద్య, ఉపాధి, రంగాలలో స్వచ్ఛందగా సేవలందిస్తున్నాడు. ఒక్క కరీంనగర్ జిల్లా పరిధిలోని వేలాది మందికి ఐ క్యాంపుల ద్వారా కంటి అపరేషన్లు, ప్రమాదంలో కాళ్లు, చేతులు కోల్పోయిన వారికి, చెవులు లేని వారికి, పుట్టుకతో కాళ్లులేని వారికి జైపూర్‌కు చెందిన కృత్రిమ అవయవాలు ఇప్పటికే వందలాది మందికి అందజేసారు. రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ, రెడ్ క్రాస్‌లాంటి స్వచ్ఛంద సంస్థలకు, ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రాణాప్రాయంలో ఉన్నవారికి రక్తాన్ని సమకూరుస్తున్నారు. జిల్లాలో పేద, మధ్యతరగతి కుటుంబాలలో పుట్టిన టెన్త్, ఇంటర్, డిగ్రీ ఆపై చదువులు చదువుతున్న విద్యార్థులకు ఆర్థిక సహాకారాలు అందిస్తున్నారు. ఉన్నత చదువులకు స్వచ్ఛంద కోచింగ్ సెంటర్‌లు నిర్వహిస్తున్నారు. ప్రతినెలలో రెండు సార్లు ఐ క్యాంపులు నిర్వహించి, అపరేషన్లు అవసరమున్న వారికి హైద్రాబాద్ తీసుకెళ్లి, ఒక రూపాయి ఖర్చులేకుండా అపరేషను చేయించి, కంటి అద్దాలు, మందులు అందిస్తున్నారు. ఇలాంటి మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్న ఆలయ



ఫౌండేషన్ నిర్వహాకులు పరికిపండ్ల నరహరి ద్వారా సహాకారం పొందిన వారు ఆయన జన్మదిన వేడుకలను ఒక పర్వదినంగా నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయన నిండ నూరేళ్లు జీవించాలని, మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని ఫౌండేషన్ ఆత్మబంధువులు, ఆలయ ప్రాంగణంలో కేకులు కట్ చేసి, మహాఅన్నదాన, వస్త్రదానం నిర్వహించారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రాంతంలోని అన్ని ప్రాంతాలకు ఆలయ ఫౌండేషన్ విస్తరింపజేసి, నిరుద్యోగులకు ఎన్‌జివోలుగా వారికి ఉపాధి కల్పిస్తూ, మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆ మహాదేవున్ని ప్రార్థించారు. ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ మాట్లాడుతూ ఫౌండేషన్ నిర్వహిస్తున్న విద్య, వైద్యం, ఉపాధి కల్పనలో లబ్ధిపొందడం కోసం ఎవరు ముందుకు వచ్చిన సహాకారం అందిస్తామని గుణసాగర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, ఆలయ ఈవో నారాయణరెడ్డి, నిర్వాహకులు యంసాని సురేష్, గందె రాజు, న్యాయవాది రాజు, జర్నలిస్టులు ఎస్ సదానందం, యండి నజీరొద్దిన్, ఎన్ రఘుపతి, యం గణేష్, కె అశోక్, ఎ రాజు, కె కుమార్, ఈ రామరావులతో పాటు వందలాది మంది పేద ప్రజలు పాల్గొన్నారు.

---

# కృష్ణన్ సేవలు మరవలేనివి..

## పోస్టల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య మాజీ ఉపాధ్యక్షులు జాతీయ తపాలా ఉద్యోగుల సమాఖ్య మాజీ ఉన్నత కార్యదర్శి కామ్రేడ్ ఎం కృష్ణన్ చేసిన సేవలు మరవలేనివని, చరిత్ర పుటల్లో ఆయన పేరు చరస్మరణీయమన్నారు. శనివారం పోస్టల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఆధ్యక్షులు యం మహేందర్ ఆధ్వర్యంలో కామ్రేడ్ కృష్ణన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2021 మార్చి1న కోవిడ్ బారినపడి మృతి చెందిన కామ్రేడ్ కృష్ణన్ ఒక్క గొప్ప నాయకున్ని కోల్పోయిందన్నారు. నిరంతరం ఉద్యోగ సమస్యలపైన ప్రభుత్వ వ్యతిరేక విధానాలపైన అలుపెరగని పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని ఆయన కొనియాడారు. కేంద్ర ఉద్యోగుల క్యాడర్ రిస్ట్రక్చర్ అంశంపైన పోరాటం చేసి విజయం సాధించడంలో ఆయన ముఖ్య పాత్ర పోషించాడని, తన వ్యక్తిగత జీవితానికంటే సంఘ జీవితానికే అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చే వారన్నారు. వారితో కలిసి పనిచేయడం ఎంతో అదృష్టమని, నేడు కేంద్ర ఉద్యోగులు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితుల్లో ఇలాంటి నాయకుడు లేకపోవడం ఉద్యోగ వర్గానికి తీరని



లోటన్నారు. కృష్ణన్ మృతి కేం ద్ర ఉద్యోగులకు చాలా నష్టం చేకూరినట్లు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం మహేందర్ తెలిపారు. అనంతరం కొవ్వత్తులతో కృష్ణన్‌కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ గ్రూప్ సి బ్రాంచ్ కార్యదర్శి జక్కు రజనికాంత్, గ్రూప్ డి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి తిరుపతి నాయక్, నాయకులు ప్రవీణ్, సమ్మె రాజు, మీస తిరుమలేష్, మొలుగూరి శ్రీనివాస్, శివమ్, అనిల్, గౌరవ్, హరీష్, సతీష్, స్వామి, రాజేష్, శివాజీలతో పాటు పలువురు పాల్గొన్నారు.

---

# హుజూరాబాద్ వార్త



## నేడు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

త్వరలో హుజురాబాద్ లో జరగబోయే రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు క్రీడాకారులను ఈనెల 2వ తేదీ ఆదివారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపిక కార్యక్రమం జరుగుతుందని హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర స్థాయి హాకీ క్రీడలు ఈనెల 16 నుండి 18 తేదీ వరకు హుజురాబాద్ లోని హైస్కూల్ గ్రౌండ్ లో రాష్ట్రస్థాయి సీనియర్ హాకీ టోర్నమెంట్ జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ టోర్నమెంట్ కు ఎంపిక కార్యక్రమం ఉమ్మడి జిల్లా హాకీ క్లబ్ సెక్రటరీ సురేందర్ సింగ్ ఆధ్వర్యంలో జరుగునని తెలిపారు. అర్హత కలిగిన క్రీడాకారులు తమ తమ హాకీ ఇండియా ఐడి కార్డులతో సెలక్షన్లకు రావాలని కోరారు. ఈ సమావేశంలో హాకీ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వర్ పాల్గొన్నారు.

## ఎస్‌సి వర్గీకరణ మృతులకు నివాళులు



*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన ఉద్యమంలో మృతి చెందిన పలువురికి శనివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం వారు చేసిన త్యాగాలు మరువలేని అని అన్నారు. సంస్మరణ దినోత్సవం సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, మాజీ కౌన్సిలర్ ముక్క రమేష్, ఇమ్మడి శ్రీధర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తడికమళ్ళ శేఖర్, నాయకులు బొరగాల రాజ్ కుమార్, మొలుగూరి ప్రభాకర్, మోరే మధు, ఎర్ర రాజ్ కుమార్, మొలుగు శ్రీనివాస్, బొడ్డు ఐలయ్య, దేవునూరి రవీందర్, బొడ్డు సంజీవ్, అందాసీ నారాయణ, అరికిల్ల ఐలయ్య, మొలుగూరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ రావుకు శ్రీపాద సాహిత్య పురస్కారం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*



హుజురాబాద్ పట్టణానికి చెందిన సోషియో కళా రవళి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు, గాయకుడు, కళాకారుడు, రచయిత గిన్నిస్ బుక్ రికార్డు పొందిన విష్ణుదాస్ గోపాల్ రావు శ్రీపాద సాహిత్య సంస్కృతిక సేవ పురస్కారం - 2025 కు ఎంపికయ్యారు. కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ 41 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి సభాపతి స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు 88వ జయంతి వేడుకల సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగే కార్యక్రమంలో జిల్లాలో వివిధ రంగాల్లో నిష్ణాతులైన పలువురు ప్రముఖులకు అవార్డులు అందజేస్తుంది. సాంస్కృతిక రంగంలో విశిష్ట సేవలు అందించిన గోపాల్ రావును పురస్కారానికి ఎంపిక చేసినట్లు అకాడమి అధ్యక్షులు జి. కృపాదానం తెలిపారు.

---

## ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు మృతి

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన ఐలవేని ప్రశాంత్ (32) అనే యువకుడు ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ బోల్తా పడి మృతి చెందిన ఘటన శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామ శివారు వద్ద జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విలాసాగర్ గ్రామానికి చెందిన ప్రశాంత్ శనివారం ఉదయం ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్ ధర్మారం గ్రామ శివారులో గల కెనాల్ వద్దకు రాగానే ట్రాక్టర్ పెద్ద టైరు పేలిపోవడంతో ట్రాక్టర్ అదుపుతప్పి పక్కనే ఉన్న కెనాల్ లోకి దూసుకు వెళ్లి బోర్లపడడంతో ప్రశాంత్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు ప్రశాంత్ కు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడి భార్య రమ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వరంగంటి రవి తెలిపారు.

# కార్మికులను కట్టుబానిసలు చేస్తున్న మోడీ సర్కారు

**టియుసిఐ రాష్ట్ర నాయకులు ఆడేపు శంకర్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలు అన్ని మారుస్తూ కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేస్తున్నారని తెలంగాణ ప్రగతి శీల భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం (టియుసిఐ) రాష్ట్ర నాయకులు ఆడేపు శంకర్, గౌరవ అధ్యక్షులు గూడూరి వైకుంఠం అన్నారు. రామగుండం భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో శనివారం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. లేబర్ ఆఫీసర్ ద్వారా కనీసం రావాల్సిన బెనిఫిట్స్ ఏవి కూడా సకాలంలో ఇవ్వడం లేదని, లేబర్ కార్డులు ఆన్‌లైన్ చేసుకోవడానికి కూడా సమయం పడుతుందని అన్నారు. కార్మికులకు రావాల్సిన హక్కులు వచ్చే పరిస్థితి లేదని, హెల్త్ కార్డులు, గృహ నిర్మాణం డెలివరీ అయితే వచ్చే డబ్బులు ఏమి కూడా లేబర్ ఆఫీసర్లు కార్మికులకు అందించడం లేదని, ఇవి తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. ఆంధ్ర మేస్త్రీలు ఇక్కడ పనిచేస్తూ ఈ ప్రాంతంలో ఉన్న ప్రజల వద్ద ఎక్కువ డబ్బులు తీసుకొని రెండు నిర్మిస్తానని చెప్పి పారిపోతున్న పరిస్థితి ఉందని, అలాంటి వారికి పైన కూడా చర్యలు తీసుకోవాలని, ఈ ప్రాంతంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు, మేస్త్రీలు ఐక్యంగా ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి వెంకన్న, ఖరీం, పిల్లి సమ్మయ్య, దొంతుల హనుమన్న, భూమయ్య, రాజేష్, పల్లె రాజేష్, ఎస్.భూమయ్య తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



## 108 అంబులెన్స్ టెక్నిషన్‌కు స్టార్ ఈఎంటి అవార్డు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:




108 అంబులెన్స్ లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా సుల్తానాబాద్ లో విధులు నిర్వహిస్తున్న దాసారపు సంపత్ కు స్టార్ ఈఎంటి అవార్డు దక్కింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ ప్రోగ్రాం మేనేజర్ సలీం ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పెద్దపెల్లి జిల్లా108 కో ఆర్డినేటర్ జంపాల కుమారస్వామి అత్యవసర వైద్య సేవలో ముఖ్యమైన పాత్ర వ్యవహరించే 108 అంబులెన్స్ సర్వీస్ విభాగంలో పేషెంట్ కు సంబంధించిన ప్రీ హాస్పిటల్ కేర్ సేవలను, ఉత్తమమైన ప్రతిభను కనబరిచినందుకు ప్రశంసా పత్రాన్ని ఇచ్చామన్నారు. తమ తోటి ఉద్యోగి కి స్టార్ ఈఎంటి అవార్డు ప్రశంసా పత్రం రావడం పట్ల తోటి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

# రామగుండం కమిషనరేట్‌కు మూడు పోలీస్ జాగిలాలు

**నేరాల నియంత్రణలో జాగిలాల పాత్ర కీలకం**
**రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీలో ఏడాది పాటు శిక్షణ పొందిన 24వ బ్యాచ్‌కి చెందిన జాగిలాలు శుక్రవారం పాసింగ్ అవుట్ పూర్తి చేసుకొని మూడు జాగిలాలు రామగుండం కమిషనరేట్‌కు వచ్చాయి. ఈ మేరకు డాగ్స్, డాగ్స్ హ్యాండ్లర్స్ శనివారం రామగుండం సిపి ఎం.శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ నేరాల నియంత్రణలో, నార్కోటిక్, ఎక్స్‌ప్లోజీవ్స్ గుర్తించడంలో పోలీస్ జాగిలాల పాత్ర చాలా కీలకమని అన్నారు. ఇందులో నార్కోటిక్ డాగ్ (జెస్సి) గంజాయి, మత్తు పదార్థాల గుర్తింపులో, స్నిపర్ డాగ్ (రైడర్) ఎక్స్‌ప్లోజివ్ గుర్తింపులో, ట్రాకర్ డాగ్ (బ్రెటసన్) వివిధ రకాల నేరాలకు పాల్పడిన నిందితులను గుర్తించడంలో సంవత్సరకాలం శిక్షణ పొంది కమిషనరేట్‌కు వచ్చినట్లు సిపి వివరించారు. నేరాల నియంత్రణలో పోలీసులకు జాగిలాలు ఎంతో సహకరిస్తాయని అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరం జరిగిన చోట పరిసరాల్లో వాసన చూసి నిందితులు, అనుమానితులను, నేరస్తులను త్వరగా గుర్తించడానికి జాగిలాలను ఉపయోగించడం జరుగుతుందని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి పట్టుకోవడంలో, ఎక్స్‌ప్లోజివ్స్, బాంబ్స్‌ను గుర్తించిన విధంగానే డ్రగ్స్, గంజాయిని ట్రేస్ చేసేందుకు ఈ నార్కోటిక్ స్నిఫర్ డాగ్స్ కీలక పాత్ర ఉంటుందని సిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఆర్ఐలు వామనమూర్తి, శ్రీనివాస్, మల్లేశం, సంపత్, సిసి హరీష్ తదితరులున్నారు.

## సింగరేణి ఆర్జీ 2లో 99శాతం బొగ్గు ఉత్పత్తి

**–ఉత్పత్తి వివరాలను వెల్లడించిన జిఎం బి.వెంకటయ్య**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో ఫిబ్రవరి మాసానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలలో 10,47,700 టన్నులకు గాను 10,35,179 టన్నులతో 99శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జిఎం బి.వెంకటయ్య తెలిపారు. శనివారం జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫిబ్రవరి మాసపు బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, ఓవర్ బర్డన్ వెలికితీత, రవాణా వివరాలను వెల్లడిరచారు. ఓబి వెలికితీతలో 57,00,000 క్యుబిక్ మీటర్లగాను 53,49,226 క్యూబిక్ మీటర్లతో 94శాతం వెలికి తీయడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ నెలలో ఓసిపి3 సిహెచ్‌పి నుంచి 7,39,584 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని తెలిపారు. 202425 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 87,80,000 టన్నులకు గాను 82,94,711 టన్నులు 94శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందని తెలిపారు. రాబోయే నెల రోజుల్లో వంద శాతం ఉత్పత్తి సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజనీర్ నరసింహారావ్, ఎస్‌ఓటూ జిఎం ఎం.రాముడు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం వర్క్ షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర తదితరులున్నారు.

# సన్ షైన్ స్కూల్‌లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్– ప్రభాతవార్త:






మండలంలోని పెగడపల్లి గ్రామం ఉన్న సన్ షైన్ పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారా న్ని తీసుకోవాలని పిల్లలకి సూచించారు. మొబైల్ వాడడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు కూడా స్వయంగా మంచి ఆహారం పిల్లలకి అందియాలని కోరారు. గత 13 సంవత్సరాలుగా పాఠశాల నిర్వహిస్తున్న కరస్పాండెంట్‌ని అభినందించారు.ఈ ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమంలో గోపగోని సారయ్య గౌడ్ తో పాటు సినీనటి మరియు సోషల్ యాక్టివిస్ట్ శిరీష సన్ షైన్ పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ విద్యాసంవత్సరం నుండి డిజిటల్ విద్యని బోధిస్తున్నారని తెలియజేశారు.దీని వల్ల ప్రతి పిల్లవాడు నేర్చుకొనే విద్యా విధానంలో గణనీయమైన మార్పులు వస్తాయని అన్నారు.ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమం ప్రాధాన్యత ను తెలియజేస్తూ,ఆరోగ్యమే మహాభాగ్యం మన ఆరోగ్యం మన బాధ్యత అని తెలిపారు. ప్రస్తుత సమాజంలో పిల్లలు పెద్దలు అందరూ జంక్ ఫుడ్ కు అలవాటు పడుతున్నారని దీనివల్ల అనారోగ్య పాలవుతున్నారని మనం తీసుకునే ఆహారపు అలవాట్ల పట్ల జాగ్రత్త వహించాలని, అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఇటువంటి తిను బండారాలకు పిల్లలు దూరంగా ఉంచాలని సూచించారు. దీనిలోని భాగంగానే విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధి సాధించాలని మా పాఠశాల ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ప్రస్తుత సమాజం వంటలు చేసే నైపుణ్యానికి గిరాకీ పెరిగిందని,ప్రతి ఒక్కరు దీనిపైన కూడా అవగాహన పెంచుకొని ఈ రంగంలో కూడా రాణించడానికి కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల సహకారంతో వంటకాలను స్వయంగా తయారు చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో 115 రకాల పై వంటకాలు ప్రదర్శించారు. కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరు వీటిని స్వీకరించి తమ బాల్యపు అనుభూతులను నెమర వేసుకొని చిన్నారులను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని వారు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్, మాజీ వార్డ్ సభ్యులు, శ్రీరాంపూర్ తిలీ నీలిమ , ఇన్చార్జి నిహారిక ,మమత , అంజుమ్ చిత్ర , నరేష్ ,సుప్రియ,నిహారిక, జెస్సీ, సుమలత శ్రీ లక్షిత, లీల, మోనిక మరియు తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి జన్మదిన వేడుకలను ఆలయ ఫౌండేషన్ వాలంటీర్ లంక సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 11వ డివిజన్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల శనివారం ఈ వేడుకలను చేపట్టారు. ముఖ్య అతిథిగా ఆలయ ఫౌండేషన్ సిఈఓ తీట్ల రమేష్ బాబు, బొంకూరి మధు కేక్ చేసి, విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నాగార్జున, లంక నరేష్, సుకుమార్, వినీత్, శ్రీనివాస్, వెంకటేష్, సతీష్, సాగర్ తదితరులున్నారు.

## సింగరేణి సివిల్ జిఎం పర్యటన

గోదావరిఖని, ప్రభాతవార్త:

రానున్న వేసవి కాలంలో సింగరేణి ఆర్జీ 1, 2, 3 ఏరియాల్లోని కార్మిక కాలనీల ప్రజలకు మంచి నీటి సమస్య తలెత్తకుండా సత్వర చర్యలు చేపట్టేందుకు కొత్తగూడెం నుంచి జిఎం సివిల్ సూర్య నారాయణ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా గోదావరిఖని వద్ద గల గోదావరి నదిని సందర్శించారు. వేసవిలో తీసుకోవాల్సిన చర్యలపై సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గోదావరి నీటి ఎద్దడి సమస్య కారణంగా ఇతర పద్ధతులు ఉపయోగించుకొని వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం సివిల్ నాగేశ్వర్ రావు, ఆర్జీ 1 సివిల్ వసంత్ కుమార్, ఆర్జీ 2 సివిల్ ధనుంజయ్, ఆర్జీ 3 సివిల్ రాజేంద్ర కుమార్, ఇతర సివిల్ అధికారులు, సూపర్ వైజర్స్ ఉన్నారు.

# రైతులకు భీమా కల్పించలేని వ్యవసాయ కమిషనర్ ను విధుల నుండి తొలగించాలి

**.మృతి చెందిన రైతు దేవేందర్ రెడ్డి కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి ..**

**. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త,

ఇటీవల గుండె పోటు తో మృతి చెందిన చొప్పదండి మండలం భూపలపట్నం గ్రామానికి చెందిన రైతు గుర్రం దేవేందర్ రెడ్డి కి ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో శనివారం రోజున జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతు గుర్రం దేవేందర్ రెడ్డి కి 2022 లోనే పట్టాదారు పాస్ బుక్ జారీ అయినప్పటికీ రైతు బీమా పథకంలో అతని పేరు నమోదు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని , ప్రస్తుతం బీమా లేని కారణంగా మృతుని కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందన్నారు. ఆపదలో రైతు కుటుంబాల ను ఆదుకునేందుకు ఉద్దేశించిన



రైతు భీమాపధకంపరిహారంఅందకఅతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుందని, భీమా నమోదు చేయించని సంబంధిత అధికారుల, ప్రభుత్వ వైఫల్యానికి భాధ్యత వహించి స్థానిక చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం రైతు కుటుంబానికి ఐదులక్షల ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హత కలిగి రైతు బీమా లో నమోదు చేయించబడని రైతుల సంఖ్య ఏడున్నర లక్షలు గా ఉందని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయన్నారు. తెలంగాణ పల్లెల్లో ప్రతి గ్రామంలో సుమారు 50 నుంచి 100 మంది రైతులు రైతు బీమా పథకంలో నమోదు చేయబడలేదన్నారు . ఇలాంటి రైతులకు బీమా లేని కారణంగా ఆకస్మాత్తుగా వారు ఏదైనా ప్రమాదంలో చిక్కుకుంటే వాళ్ల కుటుంబాలకు ధిక్కెవరని ఆయన ప్రశ్నించారు. బడ్జెట్లో రైతు బీమాకు డబ్బులు కేటాయించామని గొప్పలు చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం ఆచరణలో అర్హత ఉన్న రైతులను కూడా నమోదు చేయడంలో శ్రద్ధ చూపడం లేదని ఏడున్నర లక్షల మంది రైతులను బీమా పథకంలో నమోదు చేయించకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తెలంగాణ వ్యవసాయ కమిషనర్ ని వెంటనే వీధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే వ్యవసాయ శాఖ పట్ల అశ్రద్ధతో ఉన్న ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు తొట్ల తిరుపతి గుడిపాక సురేష్, ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య ,భూపాలపట్నం మాజీ ఉపసర్పంచ్ బైరగొని కిట్టు గౌడ్ ,సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య , ఉకంటి నరసింహారెడ్డి, దామెర మధుసూదన్ రెడ్డి ,వెంకటేష్ అఖిల్ గాండ్ల వేణు గోపాల్ ,గోపు వెంకట్ రెడ్డి , శంకర్, దూస చిరంజీవి, టంగు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తకు ఏ ఆపద వచ్చిన అండగా ఉంటా

**-- హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

అసెంబ్లీ ఎన్నికల్లో తన కోసం కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటానని, వారికి ఏ ఆపద వచ్చిన కాపాడుకుంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం హుజురాబాద్ కేసి క్యాంపు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కమలాపూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడవక ముందే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలు నెరవేర్చడంలో



పూర్తి స్థాయిలో విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై విసుకు చెందిన తెలంగాణ ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడం లేదని, వాటి అమలు కోసం ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు నిలదీయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై నిలదీస్తున్న బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై కేసులు పెడుతున్నారని, ప్రజా ప్రతినిధులను అక్రమంగా అరెస్టు చేసినప్పుడు నియోజకవర్గం మొత్తం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఇకపై రాబోయే ప్రతి ఎన్నికల్లో నాయకులంతా కష్టపడి పనిచేస్తే విజయం తప్పక మనదే అవుతుందన్నారు. మార్చి 10వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో వివిధ కమిటీలు వేయాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన వారికి అండగా ఉంటూ రాబోయే ఏ ఎన్నికల్లోనైనా వారందరి కోసం ముందుండి గెలిపించుకునే బాధ్యత తనదని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు తిరుపతి రావు, సత్యనారాయణ రావు, పిఎస్సిఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, మాజీ జడ్పీటీసీ లు లక్ష్మణ్ రావు, నవీన్, కృష్ణప్రసాద్, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలతో పాటు కమలాపూర్ మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరి వేసుకోని వ్యక్తి ఆత్మహత్య

బోయినిపల్లి, ప్రభాత వార్త:

అప్పు ఎలా తీర్చాలో తెలియక మదనపడుతూ ఓ వ్యక్తి ఉరి వేసుకున్న సంఘటన బోయినిపల్లిలో చోటుచేసుకుంది. మల్కాపూర్ గ్రామానికి చెందిన పబ్బల్ల కొమురయ్య(55) మూడు నెలల క్రితం తన కుల సంఘంలో 30 వేల రూపాయలు తీసుకొని రెండు నెలలుగా అట్టి డబ్బులు కట్టడం లేదు. శనివారం కులం చిట్టి ఉన్నందున అవి ఎలా కట్టాలో అని బాధపడుతూ తన పొలం వద్ద ఉదయం ఆరు గంటలకు కరెంటు పోల్ కి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని కొడుకు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పృధ్వీధర్ గౌడ్ తెలిపారు.

## అదనపు కట్నం కోసం వేధించిన వారిపై కేసు నమోదు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

అదనపు కట్నం కోసం వేధించిన అత్తింటి వారిపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ వరంగంటి రవి తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం.... జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన వెలగందుల ప్రనూష (30)కు లక్షెట్టిపేట గ్రామానికి చెందిన వెలగందుల రాకేష్ కుమార్ (35) అనే వ్యక్తితో 2017లో వివాహం జరిగిందని అప్పటి నుండి ఒక మూడు నెలలు బాగానే ఉన్నామని, తర్వాత తన భర్త రాకేష్ కుమార్ వేరే అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకొని ఆమె భర్త రాకేష్ కుమార్, అత్త విజయ లక్ష్మి, మామ సత్యనారాయణ, ఆడపడుచు అర్వపల్లి లావణ్య, ఆడపడుచు భర్త అర్వపల్లి కిషోర్ అనే వ్యక్తులు 50 లక్షల రూపాయలు అదనపు కట్నం తేవాలని ప్రతి రోజు తిడుతూ, కొడుతూ, మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారని దరఖాస్తు ఇవ్వగా వారందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రవి తెలిపారు.

## ఆర్నకొండలో ఉచిత వైద్య శిబిరం



చొప్పదండి ప్రభాతవార్త,

మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఆర్నకొండ గ్రామానికి చెందిన రెడ్డి సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్ఐసి ఏజెంటు కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా 2డి ఈకో ఈసీజీ బిపి షుగర్ తదితర రుగ్మతలపై వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు 150 మందికి పైగా వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు గ్రామానికి చెందిన పలువురు మణిశంకర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా గుండెపోటుతో మరణాలు సంభవిస్తున్నాయని అలా జరగకుండా ముందు జాగ్రత్తగా వైద్య శిబిరాలను ఫార్చ్యూన్ మెడికేర్ ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ వైద్య శిబిరాన్ని కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి గోపు జనార్దన్ రెడ్డి ఎల్లాల నాగిరెడ్డి నోముల సత్తిరెడ్డి సింగిరెడ్డి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త

## స్నేహితుని కుటుంబానికి ఆపన్న హస్తం



చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన గుర్రం దేవేందర్ రెడ్డి గత కొద్ది రోజుల కిందట గుండెపోటుతో మృతిచెందగా ఆయన స్నేహితులు ఆ కుటుంబానికి ఆపనాస్తం అందించారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని విద్యా భారతి ఉన్నత పాఠశాలలో 199495 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న బాల్య స్నేహితులు ఆ కుటుంబానికి ఆపనాస్తం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు గుర్రం దేవేందర్ రెడ్డి పదవ తరగతి బాల్యమిత్రులు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఆయనకు ఇద్దరు కూతుర్లు ఉండడంతో ఆ కుటుంబానికి 41 వేల నగదును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు భవిష్యత్తులో కూడా తమ మిత్రులందరము అండగా ఉంటామని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో చొప్పదండి పట్టణ మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్ ఆర్నకొండ రెడ్డి సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి దేశాయిపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి మునిగాల సాయి కృష్ణ న్యాయవాది మునిగాలశంకరయ్య ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి పంతంగి పర్ష య్యగుర్రం పద్మా రెడ్డి తెలుగు భాషా పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ పాత్రికేయులు సంబోజిశేఖర్ పలువురు స్నేహితులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే సత్యం

చొప్పదండి ప్రభాతవార్త,



ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూ ర్వకంగా కలిశారు. నియోజక వర్గం లోని పెండింగ్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి నిధుల కేటాయించాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రిని కోరారు. పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తామని, చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధికి సహకారం అందజేస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## కిట్స్ లో జాతీయ సైన్స్ డే సందర్భంగా సెమినార్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ భౌతిక శాస్త్ర ప్రొఫెసర్, డాక్టర్ సౌరబ్ రాయ్ ఆధ్వర్యంలో శనివారం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సైన్స్ డే సందర్భంగా సెమినార్ నిర్వహించారు. క్వాంటం కంప్యూటింగ్ ని, కంప్యూటర్స్ లలో వినియోగించి కంప్యూటర్ యొక్క శక్తి సామర్థ్యాలను పెంచుతున్నారని అన్నారు. క్వాంటం టెక్నాలజీ వలన కంప్యూటర్ యొక్క ఖచ్చితత్వం, వేగం, పనితనంలు గణనీయంగా పెరుగుతాయని వివరించారు. క్వాంటం కంప్యూటింగ్, కంప్యూటర్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులను వస్తాయని వివరించారు. క్వాంటం కంప్యూటింగ్ ను, కంప్యూటర్స్, మెటీరియల్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ, మెడిసిన్ మొదలగు రంగాలలో ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రస్తుతం వినియోగిస్తున్న కంప్యూటర్ శాస్త్రీయ రంగాలలో ఉన్న లోటుపాట్లను క్వాంటం సైన్స్ టెక్నాలజీ సరి చేయగలదని, రాబోయే కాలంలో మానవ జీవితాలను గణనీయంగా ప్రభావితం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాజేశ్వరరావు, భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ మహేందర్ రావు, డాక్టర్ రాజశేఖర్, సత్యనారాయణ, భారతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతి చెందిన అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వం ఆదుకోవాలి

### జిల్లా అధ్యక్షురాలు మమత

చందుర్తి మార్చి 1 ప్రభాతవార్త:



ప్రమాదవశాత్తు, అనారోగ్యంతో మృతిచెందిన అంగన్వాడి ఉపాధ్యాయులను, ఆయాలను ప్రభుత్వం ఆదుకోవాలని అంగ న్వాడి టీచర్స్ హెల్పర్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలు ఎదురు గట్ల మమత, చందుర్తి మండల అధ్యక్షురాలు ఆయేషా నస్రిన్ అన్నారు, చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో అంగన్వాడీ ఆయా మూడపల్లి దేవమ్మ 5 రోజులనుండి అస్వస్థకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు, ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ జిల్లాలో చాలా మంది అంగన్వాడీ ఉద్యో గులు చాలీచాలని జీతా లతో నెట్టుకోస్తున్నా రని, ఆసుపత్రి కి వెళ్ళడానికి డబ్బులు లేక వైద్యం అందక చనిపో తున్నా రన్నారు, అంగన్వాడీలకు ఎలాంటి హెల్త్ కార్డ్ లు లేవని విధుల్లో ఉండగా చనిపోయిన వారికి ఎలాంటి ఎక్స్‌గ్రేషియా రావడం లేదన్నారు, 65 సంవత్సరాలు నిండిన టీచర్, ఆయాలకి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందలేవన్నారు, పెన్షన్ కూడా రావడం లేదని, టీచర్ ఆయాలకి డ్యూటీ లో ఉండగా చనిపోయిన వాళ్లకి దహన సంస్కారాల ఖర్చు కింద టీచర్ కి 20,000 ఆయాకి 10,000 రూపాయలు ఇస్తున్నారే తప్ప ఇతర బెనిఫిట్స్ ఇవ్వడం లేదన్నారు, ఎక్స్‌గ్రేషియా అందజేస్తూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా తొందరగా ఇప్పించి టీచర్ ఆయాలకి తగిన న్యాయం చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఆయా కుటుంబానికి ఆర్థిక సహాయం

చందుర్తి మార్చి 1 ప్రభాతవార్త:



చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన అంగన్వాడీ ఆయా మూడపల్లి దేవమ్మ అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూపాయలు 10,000 ఆర్థిక సాహాయాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ అందజేశారు, దహన సంస్కారాల కింద ప్రభుత్వం పదివేల రూపాయలను మంజూరు చేసింది, అలాగే చందుర్తి మండల అంగన్వాడి అసోసియేషన్ తరపున 5000 ఆర్థిక సహాయాన్ని మండల అంగన్వాడీ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షురాలు ఆయేషా అందజేశారు, ఈ కార్యక్రమంలోని మండలంలోని అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోశెట్టిపల్లిలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం వేములవాడ రూరల్ మండలం పోశెట్టిపల్లి గ్రామంలో మాదిగ కుల బాంధవుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్ మాట్లాడుతూ మాదిగ జాతి హక్కుల కొరకు ఆత్మగౌరవ కొరకు జాతి కోసం ప్రాణాలు సైతం అర్పించి జాతి బతుకుల్లో వెలుగు నింపడానికి ఆహుతి అయిన మాదిగ అమరవీరులుకు జోహార్లు అర్పించారు. మాదిగ అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, 59 కులాలకు జనాభా ధమాషా ప్రకారం ఎవరి వాట వారికి కల్పించి పూర్తిగా న్యాయం చేస్తేనే అప్పుడే మాదిగ అమరవీరులకు నిజమైన నివాళులర్పించిన వాళ్ళం అవుతమని అన్నారు. ఈ కార్యక్రమంలో పూడూరు పోచయ్య, ల్యాగల వరప్రసాద్ ,ఎం ఇషాక్ ,ఎం శంకర్, జి భూమయ్య ఎం రత్నం ఎం కాశీరాం పి దేవయ్య ఎం సంతోష్ ఎం ధనుష్ ఎం జీవన్ తదితరులు పాల్గొన్నారు

## స్వయం ఉపాధి శిక్షణ ద్వారా నిరుపేద కుటుంబాలకు మేలు

### -అమ్మ సంస్థ అధ్యక్షులు అంకరి కుమార్

మంథని(ప్రభాతవార్త:



స్వయం ఉపాధి శిక్షణ ద్వారా నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు శనివారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్ధన మందిరంలో అమ్మ స్వచ్ఛంద సంస్థ, షాలెం మినిస్ట్రీస్, సేవా భారత్ స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ఫ్, ఫినైల్, సోఫెయిల్, వాసెలిన్, పెయిన్ బామ్ తయారు చేసి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు, రోజు వారీ జీవితంలో ఖర్చులు తగ్గించుకోవడానికి, చిన్న వ్యాపారం చేస్తూ ఆదాయం పెంచుకోడానికి ఈ వస్తువుల తయారీ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఇవ్వడానికి సేవా భారత్ సంస్థ ప్రతినిధులు ప్రదీప్, యాదిద్య పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడలోని శ్రీ చైతన్య స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ ఎక్స్‌పో 2025 పేరిట ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు చెందిన విద్యార్థులు రకరకాల ఎగ్జిబిట్స్ స్వతహాగా తయారు చేసుకొని వచ్చి పాఠశాలలో ప్రదర్శించారు. ఈ క్రమంలో 6వ తరగతి చదువుతున్న తోట శ్రావణి తయారు చేసి, ప్రదర్శించిన సేవ్ ఎర్త్ ప్రాజెక్ట్ మొదటి స్థానంలో నిలిచింది. శ్రావణి తయారు చేసిన సేవ్ ఎర్త్ ప్రాజెక్ట్‌లో భూమి ఆవశ్యకతతోపాటు భూమిని, భూమిపైన ఉండే ప్రకృతి వనరులను, సహజ సంపదను మానవులు కాపాడుకోకపోతే భవిష్యత్‌లో జరిగే అనర్థాలను వివరించింది. దీంతో ఈ ప్రాజెక్ట్ న్యాయ నిర్ణేతలను విశేషంగా ఆకట్టుకోవడంతో శ్రావణిని విజేతగా ప్రకటించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహుమతి ప్రదానోత్సవంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రావణికి మెమోంటోను అందజేసి, అభినందించారు.

# వేములవాడ వార్త

## పంచాయతీ సెక్రటరీకి గ్రామస్తుల వినతి

కొనరావుపేట, ప్రభాతవార్త.



మండలంలోని కొనరావుపేట గ్రామంలో దోమల బెడద నివారించాలని పంచాయతీ సెక్రటరీకి గ్రామస్తులు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలో దోమలు ఎక్కువగా ఉన్నాయని, దీంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. గ్రామంలో ఫాగింగ్ చేసినట్లయితే దోమల బెడద కొంత వరకు నివారించవచ్చని పేర్కొన్నారు. వెంటనే దోమల బెడదను నివారించేందుకు చర్యలు చేపట్టాలని ఈ వినతి ద్వారా కోరారు.

## ప్రభుత్వం పెన్షన్ అందించాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని మరి మడ్ల గ్రామానికి చెందిన గాజుల శ్రీకాంత్ అనే మానసిక వికలాంగునికి ప్రభుత్వం పెన్షన్ అందించాలని బిజెపి నాయకులు కుమ్మరి దిలీప్ కుమార్ కోరారు. గాజుల శ్రీకాంత్‌కు మతిస్థిమితం లేదని డాక్టర్లు గతంలో సర్టిఫికేట్ ఇచ్చారని, అప్పటి నుంచి ఇప్పటి వరకు అధికారుల చుట్టూ తిరిగి శ్రీకాంత్‌కు పెన్షన్ ఇవ్వడం లేదని తెలిపారు. మానసిక వికలాంగుడు గాజుల శ్రీకాంత్‌కు ప్రభుత్వం వెంటనే పెన్షన్ అందించాలని ఈ సందర్భంగా దిలీప్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

## బిజెవైఎంలో పలువురి నియామకం

కొనరావుపేట, ప్రభాతవార్త.



బిజెపి అనుబంధ బిజెవైఎం మండల నూతన కార్యవర్గంలో అధ్యక్షులు చల్లా జితేందర్ రెడ్డి పలువురిని నియమిస్తూ బాధ్యతలు అప్పగించారు. మండల ఉపాధ్యక్షునిగా అన్నబోయిన అభిషేక్, ఊరడి మధు యాదవ్, మండల కార్యదర్శులుగా పుల్కం ప్రశాంత్, ఐటి సెల్ కో కన్వీనర్‌గా మోగిలిపాలెం గణేష్‌లను నియమిస్తూ బాధ్యతలను అప్పగించారు. బిజెపి మండల అధ్యక్షులు మిర్యాలకర్ బాలాజీ నాయకత్వంలో పార్టీ అభివృద్ధికై, మండల ప్రజల సమస్యలపై, విద్యా రంగ సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలుగా, అందరిని సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధి కృషి చేయాలని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపునకు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

## మసీదు లలో కనీస సదుపాయాలు కల్పించాలని వినతి పత్రం

మెట్‌పల్లి టౌన్ ప్రభాత వార్త:



పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మేట్పల్లి ముస్లిం సెంట్రల్ కమిటీ ఆద్వర్యంలో శనివారం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో గల 17 మస్జిద్ లలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ,ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు అన్ని సౌకర్యాలు కలిపిస్తు బ్లీచింగ్ పౌడర్ మరియు శానిటేషన్ సౌకర్యాలు,మరియు ఇతర , లా అండ్ ఆర్డర్ సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ జగిత్యాల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జగ్తియాల , డి.య స్.పీ మెట్పాలి గారికి , ఆర్.డి.వో మెట్పల్లీ ,మెత్పల్లి మున్సిపాలిటీ కమీషనర్ , సి . ఐ , ఎస్. ఐ మెట్పలీ మేట్పల్లీ ముస్లిం సెంట్రల్ కమిటీ వినతి పత్రం ఇవ్వనైనది ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ల పంపిణీ

కొడిమ్యాల, ప్రభాతవార్త:



భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు భారాస పార్టీ క్యాలెండర్లను చొప్పదండి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ కు పంపించగా వారి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ శనివారం రోజున పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మళ్ళీ కెసిఆర్ పాలన కావాలని కోరుకుంటున్న ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరు కృషిచేసి పార్టీకి పూర్వవైభవాన్ని తీసుకు రావలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొత్తూరు స్వామి, సింగిల్ విండో డైరెక్టర్ పర్లపల్లి ఆనందం, రైతు బంధు సమితి అధ్యక్షులు రాజేశం, యువజన విభాగం అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, చొప్పదండి నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ మొగిలిపాలెం రమేష్, యువ నాయకులు కాయిత రాజు, దీకొండ చంద్రశేఖర్, రాచకొండ చంద్రమోహన్, మొగిలిపాలెం శ్రీనివాస్, డీజే శేఖర్, కాసరపు తిరుపతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమర వీరుల త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ

### ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాబితాపూర్ లో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు అమర వీరుల త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని ఎమ్మార్పీఎస్ నాయకులు నక్క సతీష్ అన్నారు శనివారం మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అమరవీరులకు రెండు నిమిషాలు మోనం పాటించారు అనంతరం మాదిగ అమరవీరుల చిత్రపటలకు పూలమాలలు వేసి కొవ్వతులతో నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ వర్గీకరణ కోసం అసువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు మాదిగ అమరవీరుల పోరాట ఫలితంగానే ఎన్నో హక్కులు సాధించుకున్నామని అమరవీరులు చేసిన త్యాగాలను గుర్తుపెట్టుకుని పెట్టుకుని మాదిగలు ముందుకు సాగాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తడగొండ సంతోష్, నీలం సాయికుమార్ నక్క బాబు నీలం సిద్దు నక్క రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు



## ముగిసిన కరాటే శిక్షణ తరగతులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:





బాలికల స్వీయ రక్షణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కరాటే శిక్షణ తరగతులు మండలంలో శనివారంతో ముగిశాయి. గంభీరావు పేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు నెలలుగా బాలికలకు కరాటే శిక్షణ తరగతులు నిర్వహించారు. ముగింపు సందర్భంగా మండల విద్యాధికారి సంటి గంగారాం మాట్లాడుతూ ఆడపిల్లల స్వీయ రక్షణకు కరాటే ఎంతో దోహదపడుతుందని అన్నారు. కరాటే శిక్షణతో ఆడపిల్లలు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్ళినట్లయితే ఎన్నో అవరోధాలు జయించవచ్చునని వివరించారు. కరాటే లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో కరాటే శిక్షకులు మరగల బుచ్చిబాబుతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందము విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్స్యకార సొసైటీల అభివృద్ధిపై అవగాహన

తంగళ్ళపల్లి, మార్చి 01, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం చిన్న లింగాపూర్ గ్రామంలో మండలానికి సంబంధించిన మత్స్యకార సొసైటీల అభివృద్ధి,మత్స్య సంపద తదితర అవకాశాలకు సంబంధించిన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ మేరకు మత్స్యకార సొసైటీల అభివృద్ధి, సంపదపై వారు చర్చించారు. అనంతరం ముఖ్య అతిథులు గా హాజరైన జిల్లా మత్స్య శాఖ చైర్మన్ చొప్పరి రామచంద్రం,మత్స్య సహకార సంఘాల డైరెక్టర్ కునవేణి పర్శరాములు,మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తిరుపతి లను మత్స్య సహకార సంఘం,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రేగుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మత్స్య సహకార సొసైటీ అధ్యక్షులు,కార్యదర్శులు,ఉపాధ్యక్షులు, సభ్యులు,చిన్న లింగాపూర్ ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## భారత సురక్ష సమితి ఆధ్వర్యంలో మోడీ యోగి చిత్ర పటాలకు పాలాభిషేకం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ప్రయాగ్ రాజ్ కుంభమేళాను విజయవంతం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ ,యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చిత్రపటాలకు భారత సురక్ష సమితి ఆధ్వర్యంలో శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షుడు చిట్ల గంగాధర్ మాట్లాడుతూ 143 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ ప్రయాగరాజ్ కుంభమేళాకు అద్భుతమైన సౌకర్యాలు కల్పించి విజయవంతం చేసేందుకు కృషిచేసిన నరేంద్ర మోడీ, యోగి ఆదిత్యనాథ్ లు కారణజన్ములని కొనియాడారు. హిందూ ధర్మ రక్షణకు నిరంతరం కృషి చేస్తూ భవిష్యత్తులో సనాతన ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేస్తున్న మహనీయులని అన్నారు. ప్రపంచమే ఆశ్చర్యపోయేలా ఒక కొత్త నగరాన్ని సృష్టించి కుంభమేళాకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించడంలో యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కృషి అమోఘమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏ సి ఎస్ రాజు, పుప్పాల సత్యనారాయణ, చిట్ల గంగాధర్,వేముల పోచమల్లు, నరెందుల శ్రీనివాస్, బాషెట్టి ప్రభాకర్,వేముల దేవర్నజ, ఎడమల వెంకట్ రెడ్డి, కస్తూరి లక్ష్మా రెడ్డి, తూనికి అంజన్న, గాధాసు భుమన్న, రాపర్తి రవి, సిరిపురం గంగారాం, బండారి మల్లికార్జున్, బోగ దేవన్న, కొత్తకొండ బాలన్న, తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## అక్రమ టోల్‌గేట్ తొలగింపు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని ఓడేడు - టేకమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామాల మధ్యనున్న మానేరులో అక్రమంగా ఏర్పాటు చేసిన టోల్ గేట్‌ను మంథని సిఐ రాజు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం తొలగించారు. అక్రమంగా మానేరులో మట్టి పోసి టోల్ గేట్ ఏర్పాటు చేసి రాకపోకలు కొనసాగిస్తున్న వాహనదారుల వద్ద నుంచి అక్రమంగా డబ్బులు వసూళ్లు చేయడంతో పోలీసులు, రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకొని అక్రమంగా ఏర్పాటు చేసిన టోల్ గేట్‌ను తొలగించారు. మరోసారి ఇక్కడ టోల్ గేట్ ఏర్పాటు చేసి వసూళ్లకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. సిఐ వెంట ఆర్ఐ శ్రీధర్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 1లో 110శాతం బొగ్గు ఉత్పత్తి

### -జిఎం డి.లలిత్ కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో ఫిబ్రవరి మాసంలో 3,84,800 బొగ్గు ఉత్పత్తి లక్ష్యంకు గాను 4,22,869 టన్నులతో 110శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జిఎం డి.లలిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి మాసం ముగింపు నాటికి 44,92,400 ఉత్పత్తి లక్ష్యంకు గాను 42,21,765 టన్నులతో 94 శాతం ఉత్పత్తి సాధించినట్లు వెల్లడిరచారు. సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం ఇచ్చిన స్ఫూర్తితో జిడికె 11వ గనిలో ఫిబ్రవరి 19, 2025న 2800 టన్నుల రోజూ వారి బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను రికార్డు స్థాయిలో 5600 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి రికార్డు సృష్టించినట్లు తెలిపారు. అంతేగాకుండా అదే స్ఫూర్తితో సిఎస్‌పిలో రోజు 4 నుండి 5 రేకులను చేస్తున్నామని జిఎం తెలిపారు. సమష్టి కృషితో అందరం కలిసి కట్టుగా ఆర్జీ 1 ఏరియాకు నిర్థేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, ఈ సంవత్సరం కంపెనీ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిని కలిసి కట్టుగా, రక్షణతో ఉత్పత్తి చేసి కంపెనీ అభివృద్ధిలో అందరూ భాగాస్వాములు కావాలని జిఎం పిలుపునిచ్చారు. ఆర్జీ 1 ఏరియాలో ఇప్పటి వరకు 1837 మంది ఉద్యోగులు మెడికల్ ఇన్వాలిడేషన్ అవగా, 1556 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించటం జరిగిందని, అదేవిధంగా 141 మందికి 25 లక్షల చొప్పున లంసమ్ అమోంట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. 14 మందికి ఎంఎంసి ద్వారా నెలకు 26 వేల చొప్పున ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు ఆర్జీ 1 ఏరియాలో మొత్తం 1711 మందికి లబ్ది చేకూరటం జరిగిందని జియం గారు తెలిపారు. సిపిఆర్ఎంఎస్ ద్వారా ఇప్పటి వరకు 6017 మందికి మెడికల్ కార్డులను పదవీ విరమణ పొందిన కార్మికులకు అందించటం జరిగిందని జిఎం తెలిపారు. వాటిలో 5806 మంది తమ కార్డులు రెన్యూవల్ చేసుకున్నారని చెప్పారు. రానున్న ఎండాకాలం దృష్ట్యా రామగుండం ఏరియాలోని సింగరేణి కాలనీలలో ఉద్యోగుల నివాసాలకు త్రాగు నీటి సమస్య తలెత్తే అవకాశాలు ఉన్నందున ఉద్యోగులు సహకరించి నీటిని పొదుపుగా వాడుకోవాలని జిఎం తెలిపారు. అదేవిధంగా ప్రత్యామ్నాయ మార్గం కోసం మూసివేసిన మేడిపల్లి ఉపరితల గని క్వారీలో స్టోర్ అయిన నీటిని కాలనీలకు సరఫరా చేసేందు ఆలోచనలు చేస్తున్నామని తెలిపారు.

# నేరాల నియంత్రణలో నిఘా నేత్రాలు కీలకం

**ధర్మపురి సిఐ రాంనరసింహారెడ్డి**

ఎండపల్లి, ప్రభాతవార్త:



నేరాల నియంత్రణలో నిఘా నేత్రాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయ వచ్చని ధర్మపురి సిఐ రాంనరసింహ రెడ్డి పేర్కొన్నారు జగిత్యాల జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామం, గ్రామాల్లో ఉన్న ప్రార్ధన మందిరాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలన్న ఆదేశాల మేరకు జగిత్యాల డిఎస్పి డి,రఘు చందర్ సూచనల మేరకు మండలం లోని కొత్తపేట గ్రామంలో మార్కండేయ స్వామి ఆలయంలో నాలుగు నిఘా నేత్రాలను ధర్మపురి సిఐ రాంనర సింహా రెడ్డి ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భద్రతపరంగా గ్రామాన్ని సురక్షితంగా ఉంచడానికి ,గ్రామాలు గ్రామాల్లోని దేవాలయాల్లో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా ఉండ డానికి ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అందరూ ప్రతి గ్రామంలో, ప్రార్ధన మందిరాల్లో ఆలయాల్లో నిఘా నేత్రాలు ఏర్పాటు చేసుకొని,నేరాల నియంత్రణకు శాంతి భద్రతలు కాపాడడానికి పోలీసులకు ప్రజలు సహకరిం చాలని కోరారు, అనంతరం నిఘా నేత్రాలు ఏర్పాటులో సహకారం అందించిన ఆలయ కమిటీ చైర్మన్ పురుషోత్తం కమిటీ సభ్యులకు సిఐ రాంనరసింహ రెడ్డి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో,వెల్గటూర్ ఎస్సై ఆర్.ఉమా సాగర్, కానిస్టేబుల్ అదిల్ లు, పాల్గొన్నారు..

## ఎమ్మార్పీఎస్ అమరులకు ఘన నివాళి

గొల్లపల్లి ప్రభాతవార్త :



ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చేవులమద్ది రమేష్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అమరులను స్మరిస్తూ సామాజిక,సమానత్వపు పోరులో మాదిగల అస్థిత్వపు,ఆత్మగౌరవ జెండాను పట్టి జాతి భావితరాల భవిష్యత్తు కోసం తమ విలువైన ప్రాణాలను తృణప్రాయంగా వదిలిపెట్టారన్నారు అమరుల ఆకాంక్ష ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ సాధనే, అందుకు అమరులు ధారపోసిన నెత్తుటి చుక్కల సాక్షిగా వర్గీకరణను సాధిస్తాం.. ఎ,బి,సి,డి లనే నివాళిగా అర్పిస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ముల్కల శ్రీనివాస్, తడకొండ విజయ్, మండల ఉపాధ్యక్షులు తూర్పాటి అంజి, ప్రధాన కార్యదర్శి మేక స్వామి, గొల్లపల్లి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సంతోష్, హనుమాన్లు, గంగాధర్, దిలీప్, నరేష్ నవీన్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తను పార్టీ నుండి సస్పెండ్

ఎండపల్లి ప్రభాతవార్త:

మండలంలోని ముంజంపల్లి గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ కార్యకర్త మందపల్లి శ్రీనివాస్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు మండల బిజెపి కార్యవర్గం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత కొద్ది రోజులుగా మండల అధ్యక్షులు సలహా లేకుండా పార్టీ వ్యతిరేక కార్యక లాపాలకు మంద పల్లి శ్రీనివాస్ పాల్పడుతున్నట్లు,మండల అధ్యక్షులు రావు హన్మంతరావు, నిర్ధారించి పార్టీ నుండి ఆరు సంవత్సరాలు సస్పెండ్ చేస్తున్నమని, ఇకనుండి పార్టీకి మందపల్లి శ్రీనివాస్ కు ఎలాంటి సంబంధాలు లేవని ఒక ప్రకటనలో పేర్కొన్నారు

## ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకుని జన్మదిన వేడుకలు

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలం ధర్మపురి శనివారం రోజున ధర్మారం ఆలయ ఫౌండే షన్ వాలంటీర్లు, ఆలయ ఫౌండే షన్ వ్యవస్థాపకులు మరియు మధ్యప్రదేశ్ కమిషనర్, సెక్ర టరీ, పరికి పండ్ల నర హరి, ఐఏఎస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, అనం తరం ధర్మారం మండలంలోని స్థానిక ప్రముఖ సంజీవని హాస్పిటల్ డాక్టర్ ప్రశాంత్ ఎంబీబీఎస్, డాక్టర్ రాజు బి ఎం ఎస్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.డి హాఫీజ్ చేతుల మీదుగా రోగులకు ఆలయ ఫౌండేషన్ వాలంటీర్లు పండ్లు బ్రెడ్లు, పంచుతూ ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి తాళ్ల పెల్లి సురేందర్ గౌడ్, ధర్మారం ఇన్చార్జి మామిడి శెట్టి శ్రీనివాస్, వాలంటీర్లు తోడేటి మురళి గౌడ్, బొల్లం మల్లేశం, బైరి చంద్రమోళి, హాస్పిటల్ సిబ్బంది, పేషెంట్లు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత దంపతుల చిత్రపటాలకు క్షీరాభిషేకం

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలోని రాజారంపల్లి వివేకానంద కూడలి వద్ద తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రా రమేష్ గుప్తా ఆధ్వర్యంలో, తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత కోలేటి దామోదర్ మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దంపతుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు, అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన ఈగం లావణ్య రాజేందర్ కుటుంబానికి 25 కిలోల బియ్యం వితరణ చేసి,వేయి రూపాయల నగదు అందించి కుటుంబానికి బాసటగా నిలిచారు, సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలు గా పేద ఆర్యవైశ్యులను ఎవరు గుర్తించలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరాక, తెలంగాణ ఆర్యవైశ్య ముద్దుబిడ్డ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, కోలేటి దామోదర్ మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ సహకారంతో మా పేద ఆర్యవైశ్యులకి ప్రభుత్వం ఐదు ఎకరాల భూమిని కేటాయించడం వెనుక వారి కృషి అభినందనీయం,అని కొనియాడారు,ఈ కార్యక్రమంలో రాయించు సదాశివ్,యాంసాని రమేష్ గుప్తా కటకం భాస్కర్, రవి కిరణ్, గుంత సంతోష్, సిరంగి లక్ష్మణ్, చెట్ల మునీందర్, ముత్యం శ్రీనివాస్, కాసం చంద్రశేఖర్ ,ఈగం లావణ్య రాజేందర్,ఇరుకుల్ల సంతోష్, తదితరులు పాల్గొన్నారు,

## ఎమ్మార్పీఎస్ అమరులకు ఘన నివాళి

గొల్లపల్లి ప్రభాతవార్త :

ఎమ్మార్పీఎస్ ఏబిసిడి వర్గీకరణ సాధనలో అమరులైన వారికి గొల్లపల్లి మండల కేంద్రంలో అంబెద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చేవులమద్ది రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ అమరవీరులకు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అమరులను స్మరిస్తూ సామాజిక,సమానత్వపు పోరులో మాదిగల అస్థిత్వపు,ఆత్మగౌరవ జెండాను పట్టి జాతి భావితరాల భవిష్యత్తు కోసం తమ విలువైన ప్రాణాలను తృణప్రాయంగా వదిలిపెట్టారన్నారు అమరుల ఆకాంక్ష ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ సాధనే, అందుకు అమరులు ధారపోసిన నెత్తుటి చుక్కల సాక్షిగా వర్గీకరణను సాధిస్తాం.. ఎ,బి,సి,డి లనే నివాళిగా అర్పిస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ముల్కల శ్రీనివాస్, తడకొండ విజయ్, మండల ఉపాధ్యక్షులు తూర్పాటి అంజి, ప్రధాన కార్యదర్శి మేక స్వామి, గొల్లపల్లి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సంతోష్, హనుమాన్లు, గంగాధర్, దిలీప్, నరేష్ నవీన్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



## ధర్మపురి వార్త

## ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

ఎండపల్లి ప్రభాతవార్త:



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షుడు చెన్న కుమార స్వామి ఆధ్వర్యంలో మండలంలోని రాజారంపల్లి, జగిత్యాల కూడలి వద్ద మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ, రాష్ట్రంలో జరిగిన అన్ని ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించింది మాదిగలేనన్నారు,ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతో మంది మాదిగ బిడ్డలు అసువులు బాసారనీ గుర్తు చేస్తూ.వారి త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణలో కీలక పాత్ర పోషించ్చిదన్నారు. అనంతరం.జాతి అభ్యున్నతికి కృషిచేసి అమరులైన వీరులకు కొవ్వొత్తులతో ఘన నివాళి అర్పించారు ,అలాగే గ్రామ గ్రామాన మాదిగ అమర వీరులకు గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సీనియర్ నాయకులు,రాజేష్ , దళిత సంఘాల సీనియర్ నాయకులు చోప్పదండి లక్ష్మణ్, సోషల్ మీడియా కన్వీనర్ బచ్చల వినయ్ లు, దళిత సంఘాల నాయకులు,చెన్న సత్తయ్య మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అభిమానులు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రం అందుకున్న ఉర్దూ మీడియం ఉపాధ్యాయుడు

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలం తిరుమలపూర్ (పిడి) ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మొహమ్మద్ ముఖీమ్ ఉద్దీన్ స్కెర్ట్ హైదారాబాద్ ద్వారా ప్రశంసా పత్రం అందుకున్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఎస్ సి ఈ ఆర్ టి హైదారాబాద్ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన సెమినార్ కు జగిత్యాల జిల్లా నుండి ముగ్గురు ఉపాధ్యాయులు ఎంపికవగా గొల్లపల్లి మండలానికి చెందిన ఉపాధ్యాయుడు పాఠశాల తరఫున పరిశోధన పత్రం సమర్పించి రాష్ట్రస్థాయిలో ఎంపికైంది. శుక్రవారం హైదరాబాద్ లో ప్రశంస పత్రాన్ని ఎస్ సి ఆర్ టి డైరెక్టర్ వరంగల్ ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్, రాష్ట్ర పాఠశాల విద్యాధికారి ఈ వి నరసింహారెడ్డి చేతులమీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయున్ని జిల్లా విద్యాధికారి రాములు, ఎంఈఓ జమునా దేవి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం రాజేంద్రకుమార్, పేరెంట్స్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు అభినందనలు తెలిపారు.

# శనగలను మద్దతు ధరకు కొనుగోలు చేయాలి

## -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
## -క్వింటాల్ శనగలకు 5650 రూపాయల మద్దతు ధర

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**



జిల్లాలో రైతులు పండించిన శనగల పంటను పూర్తిస్థాయిలో మద్దతు జరుపు కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనగలు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో మొత్తం 175 ఎకరాలలో శనగల సాగు జరిగిందని, మొత్తం 1347 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అన్నారు. బోయినపల్లి ,చందుర్తి ,కోన రావు పేట్, రుద్రంగి మండలాల్లో ప్యాక్స్ , డిసిఎం కేంద్రాల ద్వారా శనగలు కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. శనగలు కొనుగోలు కేంద్రంలో అవసరమైన తేమ యంత్రాలు, టార్పాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు, గన్ని బ్యాగులు ఇతర సామాగ్రి అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి శనగల తరలింపు కోసం వాహనాలను సన్నద్ధం చేయాలని అన్నారు. శనగలు కొనుగోలు కేంద్రాల పై విస్తృత ప్రచారం కల్పించాలని, రైతులకు క్వింటాల్ ప్రభుత్వం 5650 చెల్లించి మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని అవగాహన కల్పించాలని, తక్కువ ధరకు అమ్ముకోకుండా చూసుకోవాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల సమీపంలో శనగలు భద్రపరిచేందుకు అవసరమైన గో డౌన్లను గుర్తించాలని అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులు, ఎఫ్.సి.ఐ, ప్రైవేట్ గోదాముల పరిశీలించి భద్రపరిచేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. శనగల కొనుగోలుకు సంబంధించి కనీసం మద్దతు ధర, పంట నాణ్యత పరిశీలన , తేమ శాతం , ఇతర నాణ్యత ప్రమాణాలపై అధికారులకు అవసరమైన శిక్షణ కార్యక్రమం సిబ్బందికి అందించాలని, జిల్లాలో శనగల కొనుగోలు కేంద్రం త్వరితగతిన ఏర్పాటు చేసి రైతుల నుంచి కొనుగోలు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హమాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెఫెడ్ అధికారి హబీబ్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలిబేగం, డి సి ఓ రామకృష్ణ , డిఎం సివిల్ సప్లై రజిత డిసిఎస్ఓ వసంత లక్ష్మి సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు

# రాజీ పడడమే రాజమార్గం

## పెద్దపల్లి జిల్లా లీగల్ సెల్ అథారిటీ స్వప్న రాణి

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పోలీసు కళాబృందం వారిచే అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్వప్న రాణి మాట్లాడుతూ రాజీ అయితే రాజమార్గమని ఈ నెల 8వ తారీఖున సుల్తానాబాద్ లో ఉచిత న్యాయ సేవా లోక్ అదలాత్ ఉంటుందని తెలిపారు.కాచాపూర్, పెద్దాపూర్ గ్రామాల్లో కేసులు ఎక్కువగా ఉన్నందున పోలీసు వారు ఈ గ్రామాలను ఎంపిక చేశారని వీరందరూ రాజీపడి కేసులను తొలగించుకోవాలని తెలిపారు.చిన్న చిన్న గొడవలు కేసులను రాజీ కుదుర్చుకొని లోక్ అదాలత్ ద్వారా ప్రజలు ఉచిత న్యాయ సేవను సద్వినియోగం చేసుకోవాలన్నారు.తల్లిదండ్రులు చిన్న చిన్న తప్పులకు మందలించకుంటే అదే పెద్ద తప్పుగా మారుతుందని సద్దుమనుగు చేసుకుని కేసులు లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు.ఈ కార్యక్రమంలో జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ సుల్తానాబాద్ దుర్గం గణేష్,బార్ అధ్యక్షులు పడాల శ్రీరాములు,ఏజి పిజి ఆంజనేయులు,జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ రెడ్డి, న్యాయవాదులు,సనత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సిబ్బంది, పోలీస్ బృందం,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## సిఅండ్ఎండికి ఎమ్మెల్యే, కనీస వేతన సలహా మండలి చైర్మన్ వినతి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సింగరేణిలో పెండిరగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్‌ను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తో కలిసి రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ శనివారం కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. సింగరేణి కార్మికుల సొంతింటి కల కోసం 250 గజాల భూమి కేటాయించి, 30లక్షల వడ్డీ లేని హౌస్ బిల్డింగ్ అడ్వాన్స్ కల్పించాలని, సింగరేణిలోని అధికారుల వలె పెర్క్స్‌పై కట్టిన ఆదాయపన్ను యాజమాన్యమే చెల్లించాలని, మారుపేర్ల మార్పు, విజిలెన్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రామగుండం, శ్రీరాంపూర్, కొత్తగూడెం ప్రాంతాల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని, లేకపోతే అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేలా హెల్త్ కార్డులను అందించాలని, మెడికల్ అటెండెన్స్ రూల్స్‌లో మార్పులు చేయాలని తదితర సమస్యలపై సిఅండ్ఎండికి వివరించారు. వీరికి సిఅండ్ఎండి సానుకూలంగా స్పందించారని రాష్ట్ర



కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తెలిపారు. వారితో పాటు ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# కోర్టు కోసం భవనాలను పరిశీలించిన మెజిస్ట్రేట్

**ఓదెల-ప్రభాతవార్త:**



ఓదెల మండల కేంద్రానికి కోర్టు మంజూరు కావడంతో కోర్టు నిర్వహణ కొరకు శనివారం సుల్తానాబాద్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బి గణేష్ భవనాలను పరిశీలించినారు అందులో ముంజాల మధు గౌడ్, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, ఇరుకుల్ల సత్యనారాయణ లకు సంబంధించిన మూడు భవనాలను పరిశీలించి అదేవిధంగా వెహికల్ పార్కింగ్ కొరకు స్థలాలను పరిశీలించినారు ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ డి గణేష్ సూపరెంటెంట్ ఎం.కొమురయ్య ఆర్ అండ్ బి అధికారులు పోత్కపల్లి ఎస్సై డి రమేష్ అడ్వకేట్స్ అంబాల రాజు వేపూరి తిరుపతి అంబాల నరసయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్‌పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల, హస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ ఏప్రిల్ లోపు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ కింద మంజూరు చేసిన సిసి రోడ్డు నిర్మాణ పనులను మార్చి 15 లోగా పూర్తి చేసి బిల్లులు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని తానై నడిపించిన శీనుబాబు

## భారీ మెజార్టీ దిశగా పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి

**మంథని ప్రభాతవార్త:**

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించిన వెంటనే మంథని నియోజకవర్గంలో నరేందర్ రెడ్డి గెలుపు కోసం ఐటి మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీనుబాబు తన భుజస్కందాల పైన భారం వేసుకొని తనదైన శైలిలో ప్రచారం నిర్వహించి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీని అందించే దిశగా తన వంతుగా కృషి చేశారు. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డిని ప్రకటించిన తర్వాత అతని గెలుపు బాధ్యతలను పూర్తిస్థాయిలో శ్రీనుబాబు తన బాధ్యతగా భావించి మంథని నియోజకవర్గంలో మండలాల వారిగా సమావేశాలునిర్వహించడంతో పాటు పట్టభద్రులను ఏకం చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం తీవ్రంగా కృషి చేశారు. నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల్లో ఉన్న పట్టభద్రులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడంతో పాటు వారందరినీ ఏకతాటి పైకి తీసుకువచ్చి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసే విధంగా శ్రీను బాబు కృషి చేశారు. నియోజకవర్గంలోని యూత్ కాంగ్రెస్ నాయకులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామాల వారిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలను సైనికుల్లా పనిచేసే విధంగా శ్రీను బాబు వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. పట్టభద్రులు 90 శాతం వరకు తమ ఓటును సద్వినియోగం చేసుకునే విధంగా కాంగ్రెస్ నాయకులు కృషి చేశారు. మంథనిలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పట్టభద్రులతో ఏర్పాటు చేసిన భారీ సమావేశానికి నియోజకవర్గంలోని యూత్ కాంగ్రెస్ నాయకులతో శ్రీనుబాబు ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించి సభను విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించారు. ఏది ఏమైనా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి భారీ మెజార్టీ అందించే దిశగా శీను బాబు చేసిన కృషిని కాంగ్రెస్ పార్టీ పెద్దలు అభినందిస్తున్నారు.

